చందనమూర్తికి నీరాజనం




ఆత్రేయపురం, న్యూస్‌టుడే: చందన స్వరూపుడు కొలువైన కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరుడి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, దిల్లీ తదితర ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. ఏడు ప్రదక్షిణల మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాల్లో గోవిందనామస్మరణతో మార్మోగాయి. 48 వేల మంది భక్తులు రాగా 14 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతసేవ, తొలిహారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు కొనసాగాయి. వివిధ పథకముల ద్వారా రూ.32 లక్షల ఆదాయం సమకూరింది. దూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు నడిపింది. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆనందాల హరివిల్లు



కాకినాడ రంగరాయ వైద్యకళాశాల వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. చిత్రంలో నృత్యంతో సందడి చేస్తున్న విద్యార్థినులు, జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, బోధనా సిబ్బంది. -న్యూస్‌టుడే, మసీదు సెంటర్

సరిపోదా.. ఆదివారం



ఈనాడు, కాకినాడ

ఆప్యాయతల పొదరిల్లులా ఒకప్పుడు కుటుంబాలు కళకళలాడేవి.. మరి ఇప్పుడో ఎటుచూసినా చిన్న కుటుంబాలే. కన్న పిల్లలతోనైనా తల్లిదండ్రులు కాసేపు సరదాగా గడపలేని పరిస్థితులు... ఉపాధి, ఉద్యోగాల హడావుడి.. తీరిక లేని వ్యాపకాలు.. పని ఒత్తిళ్లు.. ఇంటికి వచ్చాక చిరాకులు.. కాస్త తీరిక దొరికితే ఎవరికివారు చరవాణితోనే ముచ్చట్లు.. ఆదివారం వచ్చిందంటే వారం అంతా అలసిపోయాను ఈ రోజు విశ్రాంతి అనే పరిస్థితి..సరైన పర్యవేక్షణ లేక పిల్లలు పక్కదారి పట్టడానికి ఈ పరిస్థితులే కారణమన్నది నిపుణుల వాదన.

- పిల్లలకు నాణ్యమైన సమయం కేటాయించాల్సిన ఆవశ్యకత
- పర్యవేక్షణ లేక పక్కదారి.. భావి జీవితంపైనా ప్రభావం

"తూర్పుగోదావరి జిల్లాలోని ఓ కుటుంబంలో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులే. పిల్లల బాగోగులు చూసే తీరిక లేదు. కుటుంబాన్ని ఆర్థిక వనరులు సమకూరుస్తూ.. పనివాళ్లకు అప్పగించారు. ఎదిగిన బిడ్డ ప్రవర్తనలో మార్పు వచ్చింది. మత్తుకు బానిసై చదువు పక్కదారి పట్టింది. సరిదిద్దుకునేందుకు నానా యాతన పడ్డారు.

"కోనసీమలోని ఓ కుటుంబంలో ఇంటి పెద్ద సంపాదనలో పడి వారానికి ఒక్కరోజైనా కుటుంబానికి కేటాయించేవారు కాదు. తల్లి పర్యవేక్షణ అంతంతే. ఆప్యాయతలు కరవయ్యాయి. కళాశాలలో పరిచయమైన ఓ యువకుడితో విద్యార్థిని ప్రేమలో పడింది. మాయమాటలు నమ్మి ఇల్లు వదిలి వెళ్లిపోవాలనే నిర్ణయానికి రాగా.. జరిగిన నష్టాన్ని తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తించారు.

"ఓ బాలిక చరవాణికి బానిసయ్యింది. ఎక్కువ సేపు చూడొద్దని వారించే పరిస్థితి ఇంట్లో లేదు. కొన్నాళ్లకు నిద్రలేమి, మానసిక సమస్యలు ఎదురయ్యాయి. చదువు పక్కదారి పట్టింది. తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు.

కలిసి ఉంటే కలదు సుఖం..

పిల్లల పెంపకం విషయంలో తొలుత భార్యాభర్తల మధ్య అనుబంధం కీలకం. ఇరువురూ బాధ్యత తీసుకునేందుకు ఇది దోహదపడుతుంది. తల్లిదండ్రులు దైనందిన పనుల్లో బిజీబిజీగా ఉండి పిల్లలను ఓ కంట కనిపెట్టడం, వారితో కాసేపు గడపడం మానేయడంతో సమస్యలు వస్తున్నాయి. ఇంట్లో ఒకరికి ఒకరుగా ఉంటే కుటుంబ వ్యవస్థ గాడిలో పడుతుంది.

◆ వారాంతంలో బిజీగా ఉన్నా ఆదివారం లాంటి సెలవు రోజుల్లో భార్య పిల్లలతో సరదాగా గడిపితే.. కష్టసుఖాల్లో పాలుపంచుకుంటే అంతా సాఫీగా సాగిపోతుంది.

సమయం కేటాయిద్దాం..



నిద్ర, విధులు, ఇతర అవసరాలకు కొంత సమయం కేటాయిస్తున్నట్లే.. కుటుంబానికి అవసరం. రాత్రి పూటయినా కలిసి భోజనం చేయాలి. ఆ రోజు విశేషాలు పంచుకోవాలి. వారానికోసారి సినిమా, షికార్లు, ఇష్టమైన ప్రాంతానికి వెళ్లాలి. నెల లేదా రెండు నెలలకోసారి బయటి ప్రాంతాలకు వెళ్లాలి. ఇవి మానవ సంబంధాలను మెరుగుపరుస్తాయి. కుటుంబానికి సమయం కేటాయించని, ఆది లేక కుటుంబంలోని యుక్తవయసున్న పిల్లల ప్రవర్తనలో, వ్యసనాల్లో తేడాలు వెలుగుచూశాయి. తల్లిదండ్రులు ఫోన్లలో బిజీ..అయినవారితో ఆప్యాయంగా గడిపితే అనర్థాలకు ఆస్కారం ఉండదు. - డాక్టర్ కర్రి రామారెడ్డి, మానసిక వైద్య నిపుణులు

జిల్లాల వారీగా కుటుంబాల సంఖ్య	
కాకినాడ	7,32,700
తూర్పుగోదావరి	6,41,000
అంబేడ్కర్ కోనసీమ	5,87,900

సరకుల నాణ్యత పరిశీలించాకే అనుమతి

అన్నవరంలో ఆహార తనిఖీ అధికారి

అన్నవరం: అన్నవరంలో సత్యదేవుని ప్రసాదం, నిత్యాన్నదానం, ఇతరాలకు వినియోగించే సరకుల నాణ్యతను ఆహార భద్రత అధికారులు పరిశీలించిన తర్వాతే గోదాములోకి అనుమతించాలని జిల్లా అదనపు ఆహార తనిఖీ అధికారి శ్రీనివాస్ సూచించారు. దేవస్థానం అధికారులతో శనివారం ఆయన చర్చించారు. అనంతరం ఈవో కె.రామచంద్రమోహన్‌తో సమావేశమయ్యారు. నాణ్యమైన సరకులు మాత్రమే గుత్తేదారు సరఫరా చేసేలా టెండర్ల సమయంలోనే నిబంధనల్లో పొందుపర్చాలన్నారు. టెండర్ల ప్రక్రియ ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గుత్తేదారు సరకులను దేవస్థానానికి పంపే సమయంలో తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వాటిని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రాథమికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన తర్వాతే గోదాములోకి అనుమతించాలని వెల్లడించారు.

కొబ్బరి డబ్బులు వచ్చేశాయ్!

అంబాజీపేట: అంబాజీపేట, రావులపాలెం నాఫెడ్ కేంద్రాల్లో కొబ్బరి విక్రయించిన రైతుల బ్యాంకు ఖాతాలకు బకాయి నగదు జమయింది. 203 మంది రైతులకు క్వింటాకు రూ.11,160 చొప్పున రూ.5,30,88,120 లు కొనుగోలు చేసిన 21 రోజుల్లోగా చెల్లించాలి. గడువు మీరినా రాకపోవడంపై గత నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నగదును జమ చేసినట్లు కొనుగోలు కేంద్రాల సమన్వయకర్త యు.సుధాకరరావు తెలిపారు.

ఈ దారికేం తెలుసు.. జగన్ మరిచిపోతారని

నాడు శంకుస్థాపన చేసిన మార్గం పూర్తికాక అవస్థలు

2022 మే 13. జిల్లా అంతటా ఒకటే హడావుడి. అప్పటి సీఎం జగన్ మురమళ్లలో మత్స్యకార భరోసా పంపిణీ సభకు వస్తున్నారని అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. వైకాపా జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పొన్నాడ సతీష్‌కుమార్ సొంత నియోజకవర్గంలోని ముమ్మిడివరం-కాట్రేనికోన ర.భ.శాఖ రహదారి నిర్మాణానికి రూ.24 కోట్లతో సీఎం హోదాలో జగన్ శంకుస్థాపన చేశారు. వెంటనే పనులు మొదలు పెడతారని, కష్టాలు తీరుతాయని అంతా అనుకున్నారు.

కానీ.. ఈ దారికేం తెలుసు.. అంత సులువుగా తనకు మహర్దశ పట్టదని.. జగన్ కార్యక్రమం ఆర్భాటమని, నిధులివ్వక పనులు ముందుకు సాగవని.. బిల్లులు వస్తాయనే నమ్మకం లేక గుత్తేదారు ధైర్యం చేయలేదు. ఏఈ సురేష్‌ను




వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే దుస్థితి

అడుగగా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా రహదారులపై దృష్టిసారించిందని, అత్యవసరంగా దారి మరమ్మతులకు రూ.2 కోట్లకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పురుషులూ.. వెనుకడుగేల?

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో మగువలే ముందు



ఈనాడు, కాకినాడ

చిన్నపాటి శస్త్రచికిత్సే.. కానీ పురుషులు ఆసక్తి చూపడంలేదు. కొంత మందిలో అపోహలు సరేసరి. దీంతో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు మహిళలే ఎక్కువగా చేయించుకునే పరిస్థితి. గడచిన మూడేళ్లలో 191 మంది పురుషులు మాత్రమే ఈ శస్త్ర చికిత్సలు(వ్యాసెక్టమీ) చేయించుకుంటే.. అదే కాలంలో ఆపరేషన్లు చేయించుకున్న మహిళల సంఖ్య 4,973 ఉండడం గమనార్హం. కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) చెబుతున్న గణాంకాలివి. అవగాహన కల్పిస్తున్నా పరిస్థితిలో దశాబ్దాలుగా మార్పురాకపోవడం గమనార్హం. ఈ జీజీహెచ్ ద్వారా అయిదారు జిల్లాల ప్రజలకు వైద్యసేవలు అందుతున్న విషయం తెలిసిందే.

కాకినాడ జీజీహెచ్‌లో శస్త్రచికిత్సలిలా..

సంవత్సరం	వ్యాసెక్టమీ	ట్యూబెక్టమీ
2021	13	1,402
2022	98	1,845
2023	80	1,726



వారిది ఉద్యోగం.. వీరిది ఊడిగం

- ప్రైవేటు వ్యక్తులతో లైన్‌మెన్ల పనులు
- తరచూ ప్రమాదాలకు గురి

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

● అల్లవరం మండలం బెండమూర్లంకలో ఓ లైన్‌మేన్ నియమించుకున్న వ్యక్తిగత సహాయకుడు స్తంభంపై తీగలు సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. కొన్ని నెలలు మంచానికే పరిమితయ్యాడు.

● శుక్రవారం రాత్రి అల్లవరం మండలం దేవగుప్తం లైన్‌మేన్ సహాయకుడు బొర్రా వంశీ కాశివారిపేటలో స్తంభం నుంచి పడిపోయి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.

ఇటువంటి ఘటనలు తరచూ జిల్లాలో ఏదో ఒక మూల జరుగుతూనే ఉన్నాయి.



ప్రమాదకర పరిస్థితిలో విధుల నిర్వహణ

ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న లైన్‌మెన్‌లు భాగానే ఉంటున్నా.. పొట్ట కూటికోసం స్తంభాలు ఎక్కి విధులు నిర్వర్తించే పేదల సమిధలు అవుతున్నారు.

జిల్లాలో ట్రాన్స్‌కోలో లైన్‌మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్న వారిలో చాలా మంది స్తంభాలెక్కడం మరిచిపోయారు. విద్యుత్తు పనులు తెలిసిన ప్రైవేటు వ్యక్తిని సహాయకుడిగా నియమించుకుంటున్నారు. వారు రక్షణ చర్యలు లేకుండా పనులు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆసుపత్రి ఖర్చులు ఇచ్చి లైన్‌మెన్లు చేతులు దులిపేసుకుంటున్నారు.

సిబ్బంది వివరాలు..	
డివిజన్లు (అమలాపురం, రామచంద్రపురం)	2
సబ్ డివిజన్లు	6
ఏఈఈలు	27
లైన్‌మెన్‌లు	104

అన్ని పనులకూ వారే..

స్తంభాలు మార్చు, తీగలు సరిచేయడం, ఫ్యూజులు అమర్చడం, విద్యుత్తు సరఫరా వంటి పనులు లైన్‌మెన్‌లే చేయాలి. వీరు ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని స్తంభాలు ఎక్కిస్తే చర్యలు తప్పవు. డివిజన్ల వారీగా సిబ్బందికి అవగాహన కల్పిస్తాం.
-రాజబాబు, ఎస్ఈ

జిల్లాలో విద్యుత్తు కనెక్షన్ల వివరాలు

గృహాలు	వాణిజ్యం	పరిశ్రమలు	ప్రభుత్వ సంస్థలు	ఆక్వా	హేచరీలు
5,36,149	62,795	2,088	15,261	21,344	270

విద్యార్థులకు నకలు ధ్రువీకరణ పత్రాలు

అమలాపురం కలెక్టరేట్: గత రెండు నెలల్లో కురిసిన వర్షాలు, వరదల కారణంగా ఇంటర్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు పోగొట్టుకున్న విద్యార్థులకు నకలు పత్రాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వనుము సోమశేఖరరావు తెలిపారు. వివరాలతో దరఖాస్తును ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

జీజీహెచ్‌లో ఫిర్యాదుల పెట్టె

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో రోగులకు వైద్యసేవల్లో లేదా ఇతర ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి నోడల్ అధికారి, అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర డీఎంఈ, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామన్నారు. లేబర్ రూమ్ గేటు వద్ద, మెడికల్ విభాగంలోని సెంట్రల్ కారిడార్, సర్జికల్ విభాగంలోని కింద అంతస్తు కారిడార్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం, క్యాజువాలిటీ, ఎస్ఎస్‌వోటీ మొదటి ద్వారం, నర్సింగ్ సూపరింటెండెంట్ ద్వారం, చెవి, ముక్కు, గొంతు విభాగ ద్వారం, కార్డియాలజీ, ఎముకల విభాగం మొదటి కారిడార్, చిన్నపిల్లల విభాగం వద్ద తదితర చోట్ల ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 104కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. అవసరమైన వారు మహాప్రస్థానం సర్వీసు 9849031316 నంబరును సంప్రదించాలన్నారు.

రైతులకు నచ్చిన మిల్లులకే ధాన్యం సరఫరా

అమలాపురం కలెక్టరేట్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పలు మార్పులు చేయనున్నట్లు జేసీ నిశాంతి తెలిపారు. శనివారం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లుల ర్యాండమైజేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రైతులు తమ సమీపంలో ఉన్న, తమకు నచ్చిన మిల్లులకే ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కేంద్రం, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరు లోగా రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారెంటీలు సేకరించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. 17 శాతం ఉంటే తరుగు ఉండదని, 18 ఉంటే ఒక కేజీ, 19 ఉంటే 2 కేజీలు, 20 ఉంటే 3 కేజీలు, 21 ఉంటే 4కేజీలు, 22 కన్నా పైబడి ఉన్న ధాన్యానికి 5 కేజీల తరుగు నిర్ణయిస్తారన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సమస్యలు తలెత్తితే జిల్లా కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన 83094 32487, 94416 92275 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



సమీక్ష నిర్వహిస్తున్న జేసీ నిశాంతి

బీచ్.. చూసొద్దాం రండి..

అమలాపురం గ్రామీణం: ఉప్పలగుప్తం మండలం ఎస్.యానం బీచ్ అందాలను తిలకించేందుకు సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. బీచ్‌ను చూసేందుకు అమలాపురం నుంచి ఎస్.యానాంకు సందర్శకుల కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ప్రతి రెండు గంటలకు ఒక సర్వీసు నడుపుతామని డిపో మేనేజర్ సీహెచ్.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. సత్తిబాబురాజు, సుమన్‌వర్మ, రామకృష్ణ, వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.





EENADU Classifieds

AGRI BUSINESS

ఈస్ట్ వెస్ట్ గోదావరి వాళ్లకు మీ ఇల్లు, పొలాలు & చేపల చెరువుల వాటర్‌లో హార్డ్‌నెస్ & స్కాలింగ్ (సుద్ద) పోగొట్టి వాటర్ సాఫ్ట్‌గా చేయుటకు సాఫ్ట్‌నర్స్ అమ్మబడును. ✆ 8978045736.

AQUA

కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలంలో 10 ఎకరముల చేపల/ రొయ్యల చెరువు లీజుకు కలదు. 3 Phase 24 Hours విద్యుత్ అందుబాటులో కలదు. సంప్రదించవలసిన సెల్ నెంబరు: 90591 69999.

AUTO

VEHICLES FOR SALE

Creta 2016 Model Excellent Single Hand Maintenance Vehicle Fancy Number. Cont: 9848196232.

FOR SALE
BOLERO DIESEL TANKER 2.2 Kl With New 2200 Ltrs Tank, New Preset & Printer Electronic, Digital Diesel Dispenser.
PADMAKAR 9849126923

కారు అమ్మబడును. Model: Dutsun GO T. Date of reg. 20/08/2018, Number: AP05ET2648, Fuel Type: పెట్రోల్. Kml: 44,000. అనపర్తి, ✆ 62814 73061.

VEHICLES FOR SALE
SVD ఎంటర్‌ప్రైజెస్, తుని వారి ఫైనాన్స్ సీజింగ్ వాహనములు అమ్మకమునకు సిద్ధంగా కలవు.
- TATA 1512, TATA 1815
- బడా దోస్త్-4 ✦ TATA ACE-2
- BREZZA ✦ BALLENO
- CELERIO ✦ ECO
- MAGIC EXPRESS
- LEYLAND దోస్త్

వాహనములు కలవు. ఫైనాన్స్ సదుపాయం కలదు.
CONT: 95739 89475

BUSINESS SERVICES

BUSINESS OFFER

దీపారాధన వత్తులు, పువ్వు వత్తులు, దీపావళి, కార్తీకమాసం, నోములకు, పూజలకు కోరిన సైజులో వత్తులు తయారుచేసి హోల్‌సేల్/ రిటైల్‌గా ఇవ్వబడును. ✆ 93945 97779, 89772 33084.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

మీ వద్ద స్థలం ఉందా?
ఒక అందమైన - అధునాతనమైన గృహ నిర్మాణం కోసం చూస్తున్నారా? అయితే సంప్రదించండి



మా ప్రత్యేకతలు
- అనుభవజ్ఞులైన ఇంజినీర్లు
- 400 పైన నాణ్యతా ప్రమాణాలు
- నిష్ణాతులైన సిబ్బంది
- నిర్దేశిత సమయానికి డెలివరీ
- ప్రముఖ కంపెనీల వస్తువులకు ప్రాధాన్యత

ఇతర సేవలు
- సైట్ ప్లాన్స్
- ఫ్లోర్ ప్లాన్స్
- పెయింటింగ్ & రెనోవేషన్

Just Rs.1999 Sft.
ఆకర్షణీయమైన గృహం మీ కల అయితే.. అందమైన నిర్మాణం మా బాధ్యత.
NANDAN Estates www.nandanestates.in
More information call us +91 828282 5834/ 43/ 63

FINANCIAL SERVICES

ప్రముఖ బ్యాంకులో ప్రోపర్టీలోన్స్ (అగ్రికల్చర్ ల్యాండ్, ఖాళీ స్థలం, బిల్డింగ్ మార్ట్‌గేజ్, రేకుల షెడ్లు, కమర్షియల్ ప్రాపర్టీ) DSA కోడ్ కలదు. T&C అప్లై. ✆ 85005 58766.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

EENADU for Advertisement Contact: 8008597607

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఆన్‌లైన్ శ్రీపాద వాస్తు, జ్యోతిష్య ట్యుటోరియల్స్ వాస్తు పదముతో జ్యోతిష్యము గణితముతో నేర్పబడును, చెప్పబడును. రాజమండ్రి - రావులపాలెం. ✆ 98669 13553.

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంకు వెనుక ఫీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి చేర్చి 176 చ||గ||, 323 చ||గ||, 800 చ||గ||ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కంటైనర్ హౌస్ 40x8 కొలతలు ఇంటీరియర్ Ready to Use అన్ని వసతులు కలిగి అమ్మకానికి కలదు. Contact: 93463 35296, 93475 67631.

FLAT FOR SALE

AMALAPURAM

Amalapuram. Deluxe Flats 2 BHK 1100 Sft. Prime Location Main Road, Ready to Occupy, 100% Vasthu, SBI Project Lone available. Cont: 80196 00487.

అమలాపురం పట్టణం, భూపయ్య అగ్రహారం దగ్గర తూర్పు & ఉత్తరం facing 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 92 46 69 33 87, 98 48 99 29 41.

KAKINADA CITY

2 BHK Luxury Flats Ready to Occupy, No GST. Near to Subhanikethan School, Trust Hospital, Sarpavaram, Kakinada. ✆ 97010 01555, 89773 11112.

కాకినాడ, గాంధీనగర్ పార్క్ దగ్గర పార్క్ వ్యూ గల 3 బెడ్ ఫ్లాట్, లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యంతో, ఈస్ట్ 1300 sft, 52 UDSతో అమ్మకం. ✆ 98663 93548, 87544 60639.

★**కాకినాడ సిటీలో** 2 BHK/ 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ - రమణయ్యపేట 80 అడుగుల మెయిన్‌రోడ్ (శ్రీ గ్యాస్ ఏజెన్సీ రోడ్) & విద్యుత్‌నగర్, సురేష్‌నగర్, Opp: APSP. ✆+91 94937 41669.★

కాకినాడ, ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ Opp కిరిటీస్ ఎలైట్ న్యూ అపార్ట్‌మెంట్‌లో 5th ఫ్లోర్ ఫ్లాట్ నెం.402, 3 BHK అమ్మకానికి కలదు. కార్ పార్కింగ్ కలదు. ✆ 99488 93339.

Kkd, మధురానగర్, గోకులం దగ్గర, KSN AVE నందు న్యూ 3 HK, E/F లగ్జరీ ఫ్లాట్స్ 1450 sft, Rs.4,500/- sft. SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం, RERA Approved. ✆ 99890 95505, 86886 50420.

★★★**కాకినాడలో** 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ కేవలం 55 లక్షలకే ★APSP దగ్గరలో KAUDAలో Plots గజం 14,900 మాత్రమే ★బ్యాంక్ లోన్ కలదు. ★97044 25384 ★

కాకినాడ, FCI కాలనీ, రమణయ్యపేట లైఫ్‌లైన్ హాస్పిటల్ దగ్గర 3 BHK N/F & S/F అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అన్ని వసతులతో, అందుబాటు ధరకే అమ్మబడును. ✆ 92474 61155, 84990 95062.

2 & 3 లగ్జరీ ఫ్లాట్స్ - 3 మాత్రమే కలవు. కాకినాడ, బాలాజీచెరువు సెంటర్, పిండిప్రోలు వారి వీధి, కాటూరి రెసిడెన్సీ నందు క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అందుబాటు ధరకే అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ✆ 98480 47799.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం. 6, వలసపాకల మెయిన్‌రోడ్‌కి చేరి E/F స్థలంలో కట్టిన తూర్పు, పడమర ఫేసింగ్ గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. (రెడీ టు ఆక్యుపై). ✆ 90322 01223, 99489 44474.

కాకినాడ, కొండయ్యపాలెం, కొత్త బ్రిడ్జి మిలటరీ రోడ్‌కి దగ్గరలో 2000 sft ఇండివిడ్యువల్ 1st ఫ్లోర్ ఫ్లాట్ అమ్మబడును. తూర్పుఫేసింగ్ 3 BHK సంప్ర: సాయిబాబా, 99839 41785.

కాకినాడ, గాంధీనగర్, గాంధీపార్క్‌కి అతి దగ్గరలో E/F & W/F 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ 55 లక్షలు మాత్రమే. Cont: 99493 23556, 90328 60860.

FLAT FOR SALE
కాకినాడ, జనచైతన్యనగర్‌లో అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి.
98498 85379
94906 04074

KAKINADA RURAL

కాకినాడ, గంగరాజు నగర్, రోడ్‌నెం.6 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై) ✆ 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

★Flat for Sale in Diwancheruvu, Rajahmundry ★ 2 BHK Flat, 1065 sq.ft., Main Road NH-5. Cell: +91 83282 32120.

రాజమండ్రి A.V.అప్పారావు మెయిన్‌రోడ్ బాబానగర్ శ్రీ వెంకటేశ్వర హైట్స్ 5th ఫ్లోర్ Flat No. FF2 1300 Sft., 2 BHK Flat అమ్మకమునకు కలదు. Opp: నేతాజీ స్కూల్. నో మీడియేటర్స్. ✆ 94405 15841.

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో 2018లో కన్‌స్ట్రక్షన్ చేసిన అపార్ట్‌మెంట్‌లో 2 BHK East & West ఫేసింగ్ Flats 1050 sftతో 32 లక్షలకే అమ్మకం. ✆ 98850 81813.

3 BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, పృథ్వి టయోటా షోరూం వెనుక. Call: 81432 22277.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, కొంతమూరు-కాతేరు రోడ్‌లో బసమ్మ కాలనీ మెయిన్‌రోడ్‌కు చేర్చి 2 BHK, W/F, 1200 Sft. & N/E, 1100 Sft., & N/F, 1100 Sft. ఫ్లాట్స్ అమ్మబడును. Sft. 2,499/-. రెడీ టు ఆక్యుపై. ✆ 92213 34455.

GENERAL

3BHK W/F Flat, 2nd Floor, near (Old Mahalakshmi Temple), RJY for sale, Puja, Carprkg, Mod. Kitchen, Cont: 9849431113. No Brokers please.

2BHK flat-1200 sft w/f, 5th floor B-506 in BRK ROYAL CITY, Opp, East Railway Station, Rajahmundry is for sale Ph: 96428 00058.

3 BHK, West Facing, 1200 Sft. with Woodwork, with Car Parking, 5th Floor, Near DMart, Opp. Grandhi Chalapathirao Kalyan Mandapam, Sidharth Nagar, Kakinada. Cont: ✆ 99499 99005.

FLATS FOR SALE



Amalapuram 2BHK East Facing Flats Ready to Occupy with 100%Vasthu, 100' Road Facing Building. SBI Approved RERA Project.
Cont: 80196 00487

RJY, J.N.రోడ్, వేంకటేశ్వరనగర్, రిషిత గ్రాండ్ హోటల్ దగ్గరలో రెడీ టు ఆక్యుపై 3 BHK, 1525 Sft, E/W ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. Cont: 93919 11999, 83745 67777.

★ ★ మోరంపూడి జంక్షన్‌కు 1/4 km విద్యాసంస్థలు & సమస్త బజారుకి 1 kmలో రూ|| 57 లక్షలకే 2BHK & రూ. 67 లక్షలకే 3 BHK, గేటెడ్ ఫ్లాట్స్ లగ్జరీ సదుపాయాలతో. ✆ 93900 60136.

కొత్తగా నిర్మాణం ప్రారంభం అవ్వబోతున్న మా అపార్ట్‌మెంట్స్ 1 BHK & 2 BHK (18L - 42L) & Ind. హౌసెస్ (45L-55L), (1000-1100 Sft.) సేల్ రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్ ఏరియాస్. రాగాస్ బిల్డర్స్, Rjy, ✆ 95733 53388, 93462 36485.

నిడదవోలు, గాంధీనగర్, లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్, సూర్య రెసిడెన్సీనందు డబుల్ బెడ్ రూం ఫ్లాట్ E/F 1st floor అమ్మకమునకు కలదు. Contact No: 94410 37735.

రాజమండ్రి, వెంకటేశ్వర నగర్, మహాలక్ష్మి గుడి వీధి, సుక్షేత్ర పార్క్‌లేన్ అపార్ట్మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ నందు 2140 చ||అ||ల నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ 2 కార్ పార్కింగ్స్‌తో, జిమ్, ఫంక్షన్‌హాల్ వంటి సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. ✆ 84979 68999.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, ఎల్విన్‌పేట, ముసునేవారి వీధిలో 221.5 గ|| (67x30) వెస్ట్ స్థలములో 2 గదుల పోర్షన్ గల ఇంటితో అమ్మకం. సెల్: 99081 58131.

కాకినాడ కరణంగారి జంక్షన్, గోకులం దగ్గర మధురానగర్‌లో 276 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ రెండు పోర్షన్ల ఇల్లు/ ఖాళీస్థలం అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. ✆ 88855 24469, 96764 61222.

కాకినాడ 2టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గరలో 63 గజాలలో G+3 హౌస్ కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. Cell: 90323 13609.

కాకినాడ, కొవ్వాడ, సత్యనివాస్ కాలనీలో 207 చ॥గ॥లలో W/F 2 ఫ్లోర్స్ బిల్డింగ్ & మెహర్‌నగర్‌లో CPT ఎదురు రోడ్‌లో 136 చ||గ||లలో E/F డ్యూప్లెక్స్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 76600 90990.

కాకినాడ-వలసపాకల గాంధీజీ రోడ్‌లో N/E కార్నర్, రోడ్ ఫేసింగ్ కొత్తగా నిర్మించిన G+1 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. కార్ పార్కింగ్ కలదు. ✆ 89785 83737 & 98499 99718.

కాకినాడ దగ్గర, మాధవపట్నంలో 30 లక్షలు నుండి 60 లక్షల వరకు ఇల్లు కట్టించి అమ్మబడును. మరియు స్థలములు, ఇండ్లు అమ్మబడును, కొనబడును. లోన్స్ ఇప్పించబడును. Cont: 92488 36525.

కాకినాడ- సూర్యారావుపేట రామలింగేశ్వర అగ్రహారం నందు 318 చ||గ||లో ఉన్న G+ ఫస్ట్ ఫ్లోర్ 4 పోర్షన్లు గల బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ✆ 93962 27690, 98857 62233.

KAKINADA RURAL

ఐశ్వర్యాంబికా గుడి వెనుక వైపు ఐశ్వర్య పెరల్స్‌లో W/F 3 BHK ఫ్లాట్ నెం.319 & కాకినాడ, వాకలపూడి వేదిక ఫంక్షన్ హాలు, 9వ వీధిలో 253 చ||గ|| W/F ఇల్లు అమ్మబడును. ✆ 96660 20906, 63047 84699.

MANDAPETA

మండపేట, మెహర్‌బాబా ఆశ్రమములో గల తూర్పు ఫేసింగ్ రెండు అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్రదించలరు. ✆ 98485 36937.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి రంభ, ఊర్వశి దగ్గరలో సోమాలమ్మ గుడి వెనుక 2వ వీధి కొత్తపేటలో 50 గజాల్లో ఈస్ట్ ఫేసింగ్ 3 అంతస్థుల బిల్డింగ్ (2 BHK + 2 BHK + 1 పెంట్ హౌస్) అమ్మకం. ✆ 99897 83262.

ఇండిపెండెంటు ఇల్లు 100 చ॥గ॥లు North Facing, క్రింద రెండు గదులు, వంట గది పైన రెండు గదులు, వంట గది అన్ని సదుపాయములతో. ఆల్కట్‌తోట, రాజమండ్రి రైల్వేస్టేషన్ దగ్గరగా. Cell: 83749 69325.

RJY, కొత్తపేట పెద్దవీధిలో ఈస్ట్ ఫేసింగ్ 152 చ॥గ॥లలో G-1 క్రింద రెండు, పైన రెండు పోర్షన్లుగా గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 94941 89465.

రాజమండ్రి J.N.రోడ్ దగ్గరలో N/F, (G+2) 3 ఫ్లోర్లు, మున్సిపల్ అప్రూవ్డ్ అందమైన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 86 39 86 81 73.

రాజమండ్రి షెల్టన్ హోటల్ దగ్గర, ఈస్ట్ ఫేసింగ్ 124 చదరపు గజాలు 3 ఫ్లోర్లు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 21242/70755 53377.

RAJAMAHENDRAVARAM RURAL

RJY రూరల్, ధవళేశ్వరం, సుగుణనగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఈస్ట్ ఫేస్ బిల్డింగులు అమ్మకమునకు కలవు. ✆ 73306 11095.

కడియం హైస్కూల్ వెనుక 156 చ॥గ॥లలో N/F ఇండివిడ్యువల్ 2bhk న్యూ హౌస్‌లు.. 2. గృహ ప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మబడును. 80% లోన్ సౌకర్యం. సెల్: 87909 87737, 72729 38888.

ధవళేశ్వరం, లక్ష్మీనరసింహనగర్ ఆఫీషియల్ కాలనీ, 3వ వీధిలో 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు 183 చ||గ||ల్లో అమ్మకమునకు కలదు. ✆ 89197 30724.

రాజమండ్రి దివాన్‌చెరువులో ఫ్రూట్స్ మార్కెట్ వెనుక 150 చ||గ||లో గల నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలదు. ✆ 99662 24777.

GENERAL

RJY, Konthamuru W/F 92, Kolamuru E/F 183, E/F 145, N/F 145 Sq. Y. GUDA Approved Individual Builds. & Car Parking Ready for Sale. ✆ 97051 07150/ 91338 07442.

పిఠాపురం, మాధవపురం రోడ్డులో BSNL Office దగ్గర 6 సెంట్ల భూమిలో నిర్మించిన గ్రూప్‌హౌస్‌లో 7 Portions 2 BHK 2 Houses, 1 BHK 5 Houses అమ్మకమునకు కలదు. అద్దె ఆదాయం నెలకు 30 వేలు వస్తుంది. Cont: ✆ 91 33 58 01 00, 70 75 75 88 86.

రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద డోర్ నెం.6-12-5/2, E/F గల 140 గజములు G+1 కమర్షియల్ కమ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ అమ్మబడును. Suitable for Shops/ Officers/ Hospitals. Cell: 98851 49794.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ||గ||, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★★★ కొవ్వూరు ఊరులో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

RJY పోలీస్‌క్వార్టర్స్ వెనుక ఆల్వార్ నగర్‌లో 85 చ॥గ॥ల E/F బిల్డింగ్ & తారకరామ నగర్ 7వ వీధిలో (20'x67'), 150 చ||గ|| W/F స్థలం అమ్మకం. Cont: 98495 38977.

కాకినాడ రాయుడుపాలెం, శ్రీరామ్‌నగర్, రోడ్ నెం.3, డోర్ నెం.2-13/2, 156 చ॥గ॥లలో W/F ఇండిపెండెంట్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకంనకు కలదు. PH: 9014722455, 9391866665.

కొవ్వూరులో నార్త్, ఈస్ట్ కార్నర్ ఇల్లు 270 చ||గ|| & కొంతమూరు, మెయిన్‌రోడ్ దగ్గర్లో వెస్ట్ ఫేసింగ్ ఇల్లు 167 చ||గ|| అమ్మబడును. ప్రైవేట్ ఫైనాన్స్ కొరకు సంప్ర: 99853 52579.

LAND FOR SALE

SEETHAMMADHARA

PLOT FOR SALE
359 Sq.Yds Plot at SEETHAMMADHARA, VISAKHAPATNAM
LAND FOR SALE
75 ACRES AQUA CULTURE LAND for sale at ICHAPURAM
✆9937302345

KOTHAPETA

ఉమ్మడి తూ॥గో॥, గోపాలపురం మండలం, చెరుకుమిల్లి గ్రా. 75 సెంట్లు మామిడి-జీడితోట అమ్మకమునకు గలదు. ✆ 98669 13553, 73374 80547.

RAJANAGARAM

2 ఎకరాల 80 సెంట్ల పొలం అమ్మబడును. పుణ్యక్షేత్రం దగ్గర G.ఎర్రపాలెం గ్రామంలో నర్సరీ ప్రక్కన పొలం ✆ 96666 68598.

రాజమండ్రి దగ్గర శ్రీకృష్ణ పట్నంలో ఫలములు కలిగిన 50 సెంట్లు తోట & 19 సెంట్లు తోట అమ్మకం. ✆ 73311 24579.

RAMACHANDRAPURAM

రామచంద్రపురం మండలం, వెల్ల గ్రామంలో రెండు ఎకరముల సాగు భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 96184 10000.

GENERAL

తూగోజి రంగంపేటలో 2 య. రాయపరంలో 53 సెంట్లు. కోటపాడులో 1.15 య. తారురోడ్డుకి చేర్చి రియల్ ఎస్టేటుకి, పరిశ్రమలకి అనువుగా ఉన్న తూర్పుఫేసింగ్ పొలం అమ్మకం ఓనర్ 63023 00046, 89841 91999

తూ॥గో॥జిల్లా రంగంపేట మండలం మర్రిపూడి గ్రామ పరిధిలో 18 ఎకరములు ఆదాయం వస్తున్న పామాయిల్ తోట 3 బోర్లు డ్రిప్ సౌకర్యము గల భూమి అమ్మకము. Cont: 95531 15350.

కాకినాడ, తాళ్ళరేవు రిజిస్ట్రార్ ఆఫీస్‌కి 2.5 కి.మీ. దూరంలో శీల గ్రామాన్ని చేర్చి 1.5 Acre వరి భూమి రోడ్‌ను చేర్చి అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 91604 36666.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

పొలం అమ్మకం: రామచంద్రపురంనకు 9 కి.మీ., వేలంగికి 10 కి.మీ. మండపేటకు 22 కి.మీ., యానాంకు 22 కి.మీ., కాకినాడకు 24 కి.మీ. దగ్గరగా 8 ఎకరములు ఏకప్రతి పొలం అమ్మకమునకు కలదు. ✆ 98481 33799.

రాజమండ్రికి 20 km దూరంలో ఉన్న పెద్దేపం గ్రామంలో 1 ఎకరా 24 సెంట్లు సారవంతమైన వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. లింక్ డాక్యుమెంట్స్, పాస్ బుక్ కూడా ఉంది. సెల్: 79819 18288.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, బాలాత్రిపుర సుందరి గుడి ప్రక్కన 111 చ||గ||ల (46.6'x21.6') తూర్పు ఫేసింగ్ స్థలం పోష్ లొకాలిటీ నందు క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. ✆ 80742 34457, 94371 09558.

కాకినాడ, పనసపాడు గ్రామంలో సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం దగ్గరలో తూర్పు, పడమర ఫేసింగ్స్ 125 నుండి 200 చ||గ||ల స్థలములు అందుబాటు ధరకే అమ్మబడును. ✆ 98481 54013.

KAKINADA RURAL

కాకినాడ, అచ్చంపేట ADB రోడ్, మెడికవర్ హాస్పిటల్ వెనుక వెస్ట్ రోడ్ 25 అ||లు కలిగిన 200 చ||గ||ల 50x36 కొలతలు గల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 93467 55359.

కాకినాడ స్మార్ట్‌సిటీ పెనుగుదురు పంచెన దగ్గర, సంధ్య ఫిజియోథెరపీ కాలేజీ ఎదురుగా 6 ఎకరాల న్యూ వెంచర్‌లో KAUDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలములు అమ్మకం (డ్రైనేజి, కరెంట్, 40 అ॥ రోడ్లు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, వాటర్ పైప్‌లైన్ సౌకర్యాలతో) ✆ 73998 99799, 95532 44452.

కాకినాడకి దగ్గరలో తూరంగిలో DTCP లేఅవుట్ నందు 216 బైపాస్ రోడ్ ప్రక్కన స్థలములు అమ్మకం మరియు కరప మండలం, కొరిపల్లిలో నార్త్, ఈస్ట్ కార్నర్ 295 గజాలు ప్లాట్స్ అమ్మకము. ✆ 99129 77666.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి లాలాచెరువు, హౌసింగ్‌బోర్డు చేర్చి ధర్మపురి DTCP లేఅవుట్‌నందు 200 చ॥గ॥ (36x50) ప్లాట్లు అమ్మకమునకు కలవు. ఇల్లు కట్టుకునే సదుపాయం. అనుకూలమైన రేటుకి ఇవ్వబడును. ✆ 98660 21898.

రాజమండ్రి వెంకటేశ్వరనగర్‌లో 253, 160 చ॥లు తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలములు, విద్యుత్‌కాలనీలో 243 చ||గ|| సౌత్ ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకము. ✆ 86390 33056, 98484 51619.

రాజమండ్రి, CTRI దగ్గర, భాస్కరనగర్‌లో వెస్ట్ ఫేసింగ్ 240 చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 95508 38182.

RAJAMAHENDRAVARAM RURAL

కోరుకొండలో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ కలవు. 140 గజాల స్థలం 10 లక్షలు మాత్రమే. కరెంటు, వాటర్, డ్రైనేజీ 40 అడుగుల రోడ్ కలదు. ✆ 9493222215.

రాజమండ్రి, D.బ్లాక్ ఎదురుగా 60 అ||ల రోడ్డుకి చేర్చి కొత్తగా వేసిన రుడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కలిగిన స్థలములు అమ్మకమునకు కలవు. చ||గ|| 10,000/-. ✆ 98480 31193.

రాజమండ్రి, కొంతమూరు-కాతేరు రోడ్‌లో రావుగారి బిల్డింగ్ దగ్గర 100 చ||గ|| (20x45) S/F & 280 చ||గ|| E/F స్థలములు అమ్మకం. ✆ 98486 16010.

Rjy, కొంతమూరు కళ్యాణ్ నగర్ 9వ వీధి శేషాద్రి లేఅవుట్ వెనుకగల దుర్గా కాలనీ లేఅవుట్‌లో 200 చ||గ||, W/F 30x60 కొలతలు గల స్థలం అమ్మబడును. చ॥గ॥ 10,000/-. సెల్: 94411 08677.

RAJANAGARAM

Rjy, దివాన్‌చెరువు, మహేంద్రవనం DTCPనందు S/E కార్నర్ 300 చ||గ|| స్థలం స్విమ్మింగ్ పూల్, ఆడిటోరియం, ఎలక్ట్రిక్ ఫెన్సింగ్, సెక్యూరిటీ సౌకర్యాలతో అమ్మకము. ✆ 8008000113.

TUNI

తునిలో GNT రోడ్డుకు 100 అ॥ రోడ్డు ఆనుకొని ఉన్న 1000 చ||గ|| కమర్షియల్ స్థలం హోటల్స్, హాస్పిటల్స్‌కు అనువైనది అమ్మబడును. Cont: ✆ 92478 78730, 929200 8889.

GENERAL

Ramanayyapeta Bote Club back side South Facing 996 Sq.Y for sale at Kakinada Town. Cont : 9502888549, 9440576925.

Jangareddy Gudem Town 3200 Square Yards for Sale/ Development. Contact: Cell: 7337335254.

రాజమండ్రి హైవే, బెస్ట్ ప్రైస్ & ONGCలకు 1 Km, ఇంటర్నేషనల్ స్కూల్స్, కాలేజీలకు చేరువలో కవలగొయ్యి నందు DTCP లేఅవుట్‌లో 325 చ||గ|| స్థలం అమ్మకము. ✆ 99664 10886.

కాకినాడ, నడకుదురు (తులసినగర్) నందు కన్వర్షన్ పూర్తయి, సుమారు 2500 గజాలు ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. ఉత్తరం & పడమర రోడ్ ★ హైవేకి దగ్గర్లో. ✆ 96401 28519.

కాకినాడ, గాంధీనగర్‌లోని చీడీలపొర వీధిలో, తూర్పు ఫేసింగ్, నాలుగు వైపులా గోడలు గల 390 గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 77027 55500.

197 yd వెస్ట్, సౌత్ కార్నర్ స్థలం అమ్మకం, P.No. 520 Appmills ఎమ్ప్లాయిస్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటి కోలమూరు గ్రామం రాజమండ్రి. Ph: 9849201511.

వైజాగ్ సీతా నగర్ 2400 Yds., E/F, STBL థియేటర్స్ ఎదురుగా, అచ్యుతాపురం 2400 Yds., N/F అర్బన్ హోటల్ ఎదురుగా, రాజమండ్రి కొంతమూరు మెయిన్‌రోడ్ దగ్గర్లో 167 గజాలు వెస్ట్ ఇల్లు, కొవ్వూరు N/E కార్నర్ ఇల్లు 270 గజాలు. కాల్: ✆ 93462 36485, 99853 52579.

తూ॥గో॥జిల్లా, కొవ్వూరు మండలం, ఐ.పంగిడి గ్రామంలో సాయిబాబా గుడి ప్రక్కన, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న 60x300 అడుగుల 40 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cont: ✆ 94945 45577.

కొనబడును: విజయవాడ బందరు రోడ్డులో & కానూరు నుండి ఉయ్యూరు వరకూ అన్ని Layout, Non లేఅవుట్ ప్లాట్స్ అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 98484 32502.

PLOT FOR SALE
Located in Penuguduru Village. 3rd Bit to Kakinada Main Road.
940 Sq.Yards.
Contact: 94402 66478

కాకినాడ దగ్గరలో జి.వేమవరం జీయర్‌స్వామి ఆశ్రమం, వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గరలో 77 సెంట్లు అగ్రికల్చర్ ల్యాండ్ అమ్మకమునకు కలదు. ✆ 99129 77666.

తుని శివారు, చీపూరు గ్రామం నేషనల్ హైవే దగ్గరలో 194 చ||గ|| N/W కార్నర్ స్థలం అమ్మకం. Contact: Cell: 92906 63726.

రాజమండ్రి కోలమూరు ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో రుడా అప్రూవ్ 40' రోడ్స్‌తో 166 గ॥ స్థలములు సులభ వాయిదా పద్ధతిలో అమ్మకం. Note: IT రిటర్న్స్, Salary Slips లేకుండా స్థలం మీద 90% బ్యాంక్ లోన్ ఇప్పించబడును. Call: 98850 28899, 94419 36059.

రాజమండ్రి ఆల్‌బ్యాంక్ కాలనీ, హైవేకి అతి దగ్గరలో ఈస్ట్ ఫేస్ ప్లాట్ నెం. 9, (30.2 x 46) 153.43 చ||గ|| స్థలం తక్షణ ఇంటి నిర్మాణానికి అనువైనది అమ్మకం. ✆ 89557 43780.

కాకినాడ, కొవ్వాడ, రైల్వే గేట్ నుంచి లోపలికి ఈస్ట్ ఫేసింగ్ 130 చ||గ||లో 2 BHK హౌస్ కట్టించి ఇవ్వబడును. 52 లక్షలు లోన్ సౌకర్యం కలదు. ✆ 99129 81129.

PLOT FOR SALE
శరన్నవరాత్రి శుభాకాంక్షలతో..
అతితక్కువ పెట్టుబడులతో 90% బ్యాంక్‌లోన్ సదుపాయంతో అన్ని సౌకర్యాలతో ఇల్లు నిర్మించుకోవడానికి RJY, AIRPORT రోడ్డుకి దగ్గరగా గాడాల ఊరిలో DTCP అప్రూవ్ అయిన VEDANGO Layouts నందు 127 చ॥గ॥ W/F స్థలం అమ్మకానికి కలదు. షరతులు వర్తిస్తాయి.*
Cell: 95150 53171, 95150 53173

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ 30 సెంట్లు (1457 చ||గ||)లో 800 చ||అ|| మొత్తం లేదా విడిగా (4x365 చ||గ||లు) నెలకు (1 లక్ష)పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99493 43008.

LEASE/ RENT

GENERAL

ADB రోడ్, రామేశ్వరంపేట - కాట్రావులపల్లి రోడ్‌ను చేర్చి సూరంపాలెం జంక్షన్ దగ్గర 2.5 ఎకరాల పొలము 63x33ఆ పశువుల షెడ్లు, కరెంట్, బోర్ సదుపాయంతో లీజుకి కలదు. ✆ 94406 10196.

WANTED

GENERAL

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800

TO LET

Spacious 3BHK Flat for Rent. West Face- 3rd Floor, Ganga Bhavani Apt, Lalitha Nagar 4th Street, Rajahmundry. Lift & Car Parking Available. ✆ 9849245746.

రాజమండ్రి V.L.పురం, చక్రధర్ హాస్పిటల్ వెనుక, భరతనగర్ పిరమిడ్ హౌస్ ధ్యాన మందిరంలో 2 BHK శాఖాహారులకు మాత్రమే అద్దెకు. ✆ 94404 83875.

రాజమండ్రి J.N.రోడ్, వాకర్స్‌రోడ్, 1వ వీధి, JMK రెసిడెన్సీలో అద్దెకు 3 BHK Luxury ఫ్లాట్, W/F, 1st ఫ్లోర్, పూజ గది, లిఫ్ట్, జనరేటర్, మున్సిపల్ వాటర్. Cont: 93955 32032.

Rjy, దానవాయిపేట, డా॥ సాగర్ హాస్పిటల్ వీధిలో 2 B/R న్యూ ఫ్లాట్ 1800 Sft., E/F, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. Cell: 73828 81479.

కాకినాడ, భాస్కర్ నగర్‌లో శ్రీనగర్ మునిసిపల్ స్కూలు ఎదురు వీధిలో సాయి హేమా అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్ శ్రీరామ్ నగర్‌లో 1 BHK అద్దెకు కలవు. Cont: ✆ 94411 38688.

Rjy, మోరంపూడి స్విమ్మింగ్‌పూల్ ఎదుటి సిమెంట్ రోడ్ చివర, గాయత్రీనగర్ మూడు గుళ్ళ ప్రక్కన సాయిదీపిక నగర్‌లో ఇండివిడ్యువల్ హౌస్ పై ఫ్లోర్ 1650 Sft., 2 BHK N/F (పార్క్) అద్దెకు కలదు. ✆ 93940 94042.

COMMERCIAL

N/E రోడ్లతో సంపూర్ణ వాస్తు కలిగిన కమర్షియల్ G+1 బిల్డింగ్ రాజమహేంద్రి కాలేజి ఎదురుగా, గోకవరం బస్‌స్టాండ్ సమీపంలో అద్దెకు కలదు. ఆఫీసులు, బ్యాంకులు, హాస్పిటల్స్, షాపులకు అనువైనది. ✆ 94911 13206.

కాకినాడ, రమణయ్యపేట, ఇండస్ట్రియల్ ఏరియా ప్లాట్ నెంబర్ 6 నందు 1350 చదరపు గజాల ఏరియాలో బిల్ట్ అప్ షెడ్ 4000 Sft. 50 H.P. పవర్‌తో అద్దెకు కలదు. ✆ 76590 12955.

రాజమండ్రి - తుమ్మలోవ షిర్డీ సాయిగుడి దగ్గరగా E/F 3 ఫ్లోర్లు, 4,800 చ||అ|| విస్తీర్ణంగల బిల్డింగ్ మొత్తం బ్యాంక్స్, హాస్పిటల్స్, కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 83098 41856.

కాకినాడ, రమణయ్యపేట, 80 అ॥ల రోడ్ వైద్యనగర్-1, రోడ్ నెం.1లో G+3 బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ 1300 Sft. ఆఫీసులకు, 1st ఫ్లోర్ 1300 Sft. విత్ ఫర్నిచర్‌తో గెస్ట్‌హౌస్‌లకు అద్దెకు కలవు. Cont: ✆ 94401 26272.

రన్నింగ్‌లో ఉన్న డార్మెటరీ అద్దెకు కలదు. కాకినాడ, RTC బస్టాండ్ ఎదురుగా G+1 బిల్డింగ్, 2340 sft (All Purpose) అద్దెకు కలదు. ✆ 99517 95239.

సామర్లకోట - పెద్దాపురం రోడ్, విక్టరీ బజార్‌పైన (1st ఫ్లోర్) 6000 sft అద్దెకు కలదు. బ్యాంకులకు/వ్యాపార సంస్థలకు అనుకూలం. ✆ 86391 54688.

ముమ్మిడివరం, కొమ్మనపల్లి ★ హైవే ఫేసింగ్ ★ కమర్షియల్ బిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్, ఆఫీసులకు, సెల్ టవర్లకు, హోర్డింగులకు అద్దెకు కలదు. ✆ 98487 23316.

రాజమండ్రి SVG మార్కెట్ Complex, Opp. RTC Bus Complex. 900 Sq. Ft. (1st Floor), 450 Sq. Ft. (Gnd. Floor) షాపులు అద్దెకు కలవు. Contact: 94415 94134.

కాకినాడ, శ్రీనగర్ సత్య స్కాన్ ఎదురుగా, నార్త్ వెస్ట్ కార్నర్ Ground మరియు 1st Floor భవనం కమర్షియల్‌గా అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99482 97370.

అద్దెకు ఇవ్వబడును
RJY, సీతంపేట హెల్త్ హాస్పిటల్ దగ్గర 47x74 = 386 చ॥గ॥ స్థలంలో బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు, స్కూల్స్‌కు అనువుగా బిల్డింగ్ కట్టించి కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును.
83096 18951, 94907 11938

JOBS

bhoomatha group (భూమాత గ్రూప్) PIONEERS IN REAL ESTATE & CONSTRUCTIONS
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖలో అగ్రగామి రియల్ ఎస్టేట్ సంస్థ భూమాత గ్రూప్ వారికి తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పనిచేయుటకు
టీమ్ లీడర్స్ డైరెక్ట్ సేల్స్ టీమ్
పార్ట్ టైమ్ లేదా ఫుల్ టైమ్ కొరకు (MALE/FEMALE) కావలెను.
జీతం + కమిషన్ ఇవ్వబడును.
K.GOPAL (DIRECTOR MARKETING)
✆9885438399

Wanted Experienced Accountant to work in leading Rice Export Company at Kakinada. Cont: 96407 39999, Email: vadapalli96@gmail.com

Visakhapatnam Wanted Full Time (24 Hours) Drivers & Ward Boys Contact on Monday Evening. Cont: 9848065643, 9247251126.

Wanted Marketing Executives for Rajahmundry, Kakinada & Amalapuram. Graduates with 2-4 yrs. exp. in Marketing are eligible. Sal: 35k-50k. Contact: 8555822811.

WANTED SAFETY Engineer and Civil Engineer, 2 years experience, Location: Rajahmundry. Cont: 73311 17337.

We Need Accountant who is proficient in Account Tally, GST, TDS. Experience-3 years. Mail id: crbstonecrushers@gmail.com Cont: 85000 01961.

Wanted (1) Accountant with Tally Knowledge (2) Pharmacist (3) Pharmacy Assistant. Cont: Jagan Ortho Care, AVA Road, Rajahmundry, ✆ 88852 97999.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రొసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం॥ 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

మీరు చాలీచాలని Salaryతో ఇబ్బంది పడుతున్నారా.. KR Tech Solutionని సంప్రదించండి. Accounts and GSTలో ప్రాక్టికల్‌గా ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. మీచేత Live రిటర్న్స్ వేయిస్తారు. KR Tech Solutions, Rajahmundry. ✆ 82477 17876, 91828 24848.

కాకినాడ, మెయిన్‌రోడ్డు రాయల్ ఫర్నిచర్ నందు పనిచేయుటకు సేల్స్ స్టాఫ్, బ్రాంచ్ మేనేజర్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మరియు హెల్పర్స్ కావలెను. జీతం: 15 వేలు నుండి 30 వేలు. ✆ 95337 77222.

రాజమండ్రి, దేవిచౌక్‌లో మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు (Male/ Female) కావలెను. Cont: 73821 23711, 86394 41776.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

సైదా కాలేజీ పటవలయందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన క్యాషియర్, అకౌంటెంట్ కావలెను. వివరాలకు ఫోన్ నెం: 9848412547.

రాజమండ్రిలో ప్రముఖ సర్జికల్ షాపునందు పనిచేయుటకు (పురుషులు) సేల్స్‌లో 2 సం॥లు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, జీతం: 15k to 20k. ✆ 92466 42899.

కాకినాడ, గాంధీనగర్‌లో ప్రైవేట్ హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM/ ANM Female/ Male కావలెను. సంప్రదించండి: ✆ 90638 51568/ 88865 50044.

Wanted Restaurant Staff, కిచెన్ స్టాఫ్, సర్వీస్ స్టాఫ్. Kakinada, Contact Cell: 91362 66666.

లేడీ కంప్యూటర్/ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్ చేయగల 3 సం||లు ఆఫీసు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (వివాహిత స్త్రీలకు ప్రాధాన్యము). Qul: B.Tech/ BCA/ Polytechnic DCCP. సం: Opp. బోట్‌క్లబ్, కాకినాడ-8, Email id: rkelecworks2003@yahoo.co.in

శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్-2 (Tally), మార్కెటింగ్ మేనేజర్స్-2 మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-5 కావలెను. Ph: 80991 91919.

రాజమండ్రి మెయిన్‌రోడ్డులో గల City కంప్యూటర్స్ షోరూమ్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజినీర్ కావలెను. మినిమమ్ 2 సం॥లు అనుభవం కలిగి ఉండాలి. సెల్: 99491 64777.

సర్వీస్ & సేల్స్ ఎడ్వయిజర్స్, జీతం: 15,000/- నుండి 25,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా ఆథరైజ్డ్ డీలర్స్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 81434 12349, 94909 98888.

డేటా ఎంట్రీ ఆపరేటర్స్, జీతం: 10,000/- నుండి 15,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా ఆథరైజ్డ్ డీలర్స్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 81434 12349, 94909 98888.

★ **అకౌంటెంట్ కావలెను** (Taly మరియు అకౌంట్స్ లో అనుభవం కలిగి ఉండాలి). Cont: R.అమ్మిరాజు & కంపెనీ, మెయిన్‌రోడ్, రాజమండ్రి, ✆ 98481 84494.

నిడదవోలు శంకరాపురం హృదయాలయం ఆశ్రమ ప్రత్యేక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు జీతంకు రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, డ్రైవర్, స్వీపర్ కావలెను. సం॥ 94933 08199, 94409 42148.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషెంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.

ప్రముఖ సంస్థకు Rjy బ్రాంచ్‌లో Age 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ (Rtd.) కావలెను. గృహిణీలు కూడా అర్హులు (డిగ్రీ) (Rtd. Emply కి ప్రత్యేక ప్యాకేజీ కలదు). ✆ 93980 33529.

పని మనిషి లేదా ఆయా (స్త్రీ) కావలెను. భీమవరంలో కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలికి సేవ చేయుటకు. ఉచిత భోజనం + వసతి. ✆ 99481 61684.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.



ముఖ్య అతిథులతో విజేతలు

నన్నయలో భారత్-2047 కార్యక్రమాలు

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం): కన్యాకుమారి వివేకానంద కేంద్రం రాజమహేంద్రవరం శాఖ, నన్నయ విశ్వవిద్యాలయం సహకారంతో భారత్ 2047 'అవర్ విజన్ - మై మిషన్' అనే కార్యక్రమాన్ని శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మహా విద్యాలయ సంపర్క్ అనే కార్యక్రమంలో 'యువత అభివృద్ధి' అంశంపై పునశ్చరణ కార్యక్రమం, పేపర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయ కళాశాలల నుంచి 70 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ అయ్యారు. మొత్తం 15 బృందాలుగా, భారత్ 2047 లక్ష్యంగా యువత పాత్ర గురించి వివిధ అంశాలలో ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు పాల్గొని ఆయా పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. పి.వెంకటేశ్వరరావు, ఎ.విజయదుర్గ, రఘుభూషణం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram (92.7 Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

చెన్నైనందు పనిచేయుటకు బిర్యానీ మాస్టర్ కావలెను. Hyd & ఆంధ్రా స్టైల్ బిర్యానీ, వెజ్ & నాన్‌వెజ్ కర్రీస్, చైనీస్ ఐటమ్స్, తందూరి, గ్రిల్ మంచి జీతం + భోజనం + వసతి ✆ 99599 74714.

ప్రముఖ FMCG డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ నందు పని చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ కమ్ డేటా ఎంట్రీ చేయగలవారు కావలెను. రాజమండ్రి Cont: 98495 99582.

అకౌంటెంట్ కావలెను. యూత్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు అకౌంటెంట్ మరియు కంప్యూటర్ ఆపరేటర్, రాజమండ్రియందు హుకుంపేట ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవము కలిగిన వ్యక్తులు కావలెను. అర్హతలు: MS Office మరియు Tally ERP9 నందు కనీసం 3 సంవత్సరములు అనుభవం కలిగి ఉండాలి. డిగ్రీ పాసై ఉండాలి. Ph: 76609 86227, చివరి తేది: 20-10-2024.

మండలాల వారీగా 10 రూ. నాన్‌వెజ్ పచ్చళ్ళు మార్కెటింగ్ చేయుటకు సేల్స్‌మెన్ కావలెను. జీతం: 20,000/- (టార్గెట్ బేస్) TA + DA. Cell: 86396 49728.

WANTED
A multicrore Organisation requires
ASSISTANT GENERAL MANAGERS, CHIEF MANAGERS - M/F 40+
Prefer: Result Oriented Dynamic Persons with Ambition to Earn More. Salary + Incentives
C.V.SATYANARAYANA District Forest Officer (Rtd.) D.No.80-03-01/5, J.N.Road, RJY
94411 23957
70936 59282

రాజమండ్రి KEEL వ్యాపార సంస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి వ్యాపారాలలో అనుభవం కల ఇంగ్లీషులో మాట్లాడగలవారు కావలెను. Qlf: Any Business Degree, ఆకర్షణీయమైన జీతం. ✆ 89195 49175.

అన్నవరంలో మా హోటల్‌నందు పనిచేయుటకు వంట మాస్టర్స్ కావలెను. (టీ, టిఫిన్స్, Veg మీల్స్ చేయుటకు). Cont: 81211 12239, 78930 55772.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

కాకినాడ, జవహర్‌వీధి, ఎస్.ఆర్.పెట్స్ జోన్‌లో పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగినవారు కావలెను. (టైమింగ్స్: 10-9.30). Cont: ✆ 99853 78767.

సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: రంగ డిజిటల్స్, శశికాంత్ నగర్, కాకినాడ, సెల్: 91339 59999, 94904 49999.

రాజమండ్రి & కాకినాడ ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. DRA సర్టిఫికెట్స్ ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: 99634 07777.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు బార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలి క్యాటరింగ్. 9493931224, 7386951320.

కాకినాడ, రాజమండ్రి మరియు పరిసర పట్టణాల నుండి షాప్ టూ షాప్ సేల్స్ కొరకు ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 62816 98289, జీతం: 12,000 నుండి.

WANTED
- Project Manager
- Civil Engineer
- Civil Supervisor

B.E/ B.Tech/ Diploma With Relevant Exp in Railway Projects
Koneru Constructions Pvt.Ltd. Patamata,Vijayawada-8
Cell/Whatsapp: 93900 40925
koneruconstructionspvtltd@gmail.com

కంప్యూటర్ టచ్ ఉన్నవారికి మంచి సొంత ఉపాధి అవకాశం. సంప్రదించు సమయం సా॥ 7 గం॥ల నుండి 10 గం॥ వరకు. Cont: 99491 25425.

వైజాగ్ దగ్గర మా డెయిరీ ఫామ్‌లో ఉండి పాలు తీయుటకు, ఆవుల సంరక్షణ చేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత గృహం. పాలు ఇచ్చి. Rs. 20,000/- నెలకు ఇవ్వబడును. ✆ 9347133239.

హైదరాబాదులో ఇంట్లో వంట పని చేయుటకు వంట మనిషి కావలెను. మంచి జీతం + అకామిడేషన్ + భోజనం కలదు. సంప్ర: 9100954953.

రాజమండ్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు డిగ్రీ పాస్/ ఫెయిల్ అయిన మగవారు కావలెను. రాజమండ్రి లోకల్‌వారు సంప్రదించండి. ✆ 93463 35296, 93475 67631.

కాకినాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసులో పనిచేయుటకు టెలికాలర్స్ మరియు డోర్ టు డోర్ బ్రోచర్స్ పంచిపెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 96188 98145.

తుని, అన్నవరం, కత్తిపూడి Paytmలో పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్ కావలెను. Q: 10th, ఇంటర్. నెలకు 30,000/- సంపాదించుకోవచ్చు. బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. ✆ 92995 09299.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 99664 38377.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.35 పైఅనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అంతర్వేదిలో అష్టోత్తరశత కలశాభిషేకం


కలశపూజ చేస్తున్న అర్చకులు

అంతర్వేది: ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అష్టోత్తర శతకలశాభిషేకం ఘనంగా జరిగింది. ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు, అర్చకస్వాములు 108 కలశాల్లో జలాలు పోసి ప్రత్యేకంగా అలంకరించి విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. ప్రధాన కలశంతో ఆలయ ప్రదక్షిణ చేశారు. 108 కలశాల్లో ఉన్న జలాలు, పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్‌కు అష్టోత్తర శత కలశాభిషేకం చేశారు. భక్తులు గోవిందనామ స్మరణతో పులకించారు.

వీరేశ్వరస్వామి ఆలయానికి ఐఎస్‌ఓ గుర్తింపు


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న లక్ష్మీనారాయణ

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయానికి ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఐఎస్‌ఓ) గుర్తింపు లభించింది. ఆ సంస్థ ప్రతినిధి సుబ్రహ్మణ్యం నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. పనితీరు, నాణ్యత, భద్రత, సదుపాయాల కల్పన తదితర అంశాల్లో సంతృప్తి చెందిన తర్వాత ఈ గుర్తింపు ఇచ్చినట్లు ఏసీ తెలిపారు. ఈ గుర్తింపు మరింత బాధ్యత పెంచిందని భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందితో కలిసి శ్రమిస్తామని ఆయన పేర్కొన్నారు.

అప్రమత్తతే.. భక్తులకు రక్ష

- రాత్రి వేళ పాదయాత్ర విరామంతో మేలు
- జాతీయ రహదారిపై వాహనాలు ఢీకొని ప్రమాదాలు

న్యూస్‌టుడే - తుని, తుని పట్టణం

దసరా వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో వేలాది మంది భక్తులు భవానీ దీక్షలు చేపట్టారు. విజయవాడ అమ్మవారి దర్శనానికి పాదయాత్రగా వేసుకుంటూ వెళ్తుంటారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి వందలాది మంది జిల్లా మీదుగా నడుస్తుంటారు. తుని, అన్నవరం, కత్తిపూడి, జగ్గంపేట, రాజానగరం, దివాన్‌చెరువు మీదుగా రోజుకు సుమారు 30-40 కిలోమీటర్ల ప్రయాణించి విజయవాడ చేరుకుంటారు. నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రణాళిక వేసుకుంటున్నారు. అలాగే అయ్యప్పస్వామి, వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, వినాయకస్వామి మాలధారులు ఆయా ప్రాధాన్య రోజుల్లో దీక్ష విరమించేందుకు ఆలయాలకు వెళ్తుంటారు. భక్తి పారవశ్యంతో అడుగులు వేస్తున్న మాలధారులకు కొన్ని సందర్భాల్లో అనుకోని రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం మిగుల్చుతోంది.

● 2022 డిసెంబరు 3న విజయవాడ అమ్మవారి దర్శనానికి నడిచి వెళ్తున్న భవానీ భక్తులపైకి అతివేగంగా కారు దూసుకుపోయింది. శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం మెసెరాం గ్రామానికి చెందిన నలుగురు భవానీ భక్తులు తుని పట్టణ పరిధిలోకి ఉదయం 6 గంటలకు చేరారు.. అదే గంగా వచ్చిన కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఇద్దరు భక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు త్రుటిలో తప్పించుకున్నారు.

● గతంలో అమ్మవారి దర్శనం ముగించుకుని పాదయాత్రగా బొలెరో వాహనంలో వెళ్తుండగా ఏలమంచిలి వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరికొంత మంది గాయపడ్డారు.

● తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద జాతీయ రహదారిపై కాలినడకన వెళ్తున్న భవానీ భక్తులను వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి ఆర్వమిల్లి గ్రామానికి చెందిన గొర్లె నానాజీ(29) అక్కడికక్కడే మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన మోటూరు లక్ష్మణరావు, సుందరపు లక్ష్మణ్, గొర్లె శ్రీను స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన 29.12.23న జరిగింది. స్వగ్రామం నుంచి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

ఈ జాగ్రత్తలు అవసరం

- జిల్లాలో జాతీయ రహదారిపై ఎక్కడా నడిచేందుకు రోడ్డు లేదు. జాతీయ రహదారిపైన, పక్కన నడక సాగిస్తుంటారు. వాహనాలు పక్కనుంచి దాటి వెళ్లే సమయంలో ప్రమాదాలకు ఆస్కారం ఉంది.
- బృందాలుగా పాదయాత్ర చేసే సమయంలో ఒకరిద్దరు బొప్పున వెనుక వెనుక నడవకుండా గుంపుగా నడిచే విధంగా మేలు. మంది రోడ్డు పై పక్కపక్కనే నడిస్తే ఇబ్బందులు ఎదురవుతాయి.
- రాత్రి వీలైతే పడకుండా పాదయాత్ర ముగించి దగ్గరలోని ఆలయాలు, ఇతర శుభ్రమైన ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవడం మేలు. ఉదయం వెలుతురు వచ్చిన తర్వాత తిరిగి యాత్ర ప్రారంభించాలి.
- వాహన చోదకులు దూరం నుంచే గుర్తించేలా బ్యాగులకు లేదా చొక్కాలకు రేడియం స్టిక్కర్లు ఉండేలా ఉపయోగకరంగా ఉంటుంది.
- చాలా మంది భక్తులు ఆటోలు, చిన్న వాహనాలు, లారీలపై కిక్కిరిసి ప్రయాణిస్తూ రాకపోకలు సాగిస్తుంటారు. ఇది అత్యంత ప్రమాదకరం.
- కొంత మంది భక్తులు పోన్లతో మాట్లాడుతుంటూ, చెవిలో హెడ్‌ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటూ ముందుకు సాగుతుంటారు. ఆలాంటి సమయంలో వెనుక వచ్చే వాహనాల వారు హారన్ మోగించినా వినిపించే అవకాశం ఉండదు. భక్తులు ఇలా చేయకూడదు.


2022 డిసెంబరు 3న భక్తులపైకి కారు దూసుకువెళ్లిన సీసీ కెమెరా దృశ్యాలు (పాత చిత్రాలు)

బృందాలుగా వెళ్తే రక్షణ కల్పిస్తాం

విజయవాడ అమ్మవారి దర్శనానికి పాదయాత్ర చేసుకుంటూ బృందాలుగా వెళ్లే భక్తులు తమకు సమాచారం ఇస్తే హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల ద్వారా రక్షణ కల్పిస్తాం. భవానీ మాలధారులు జాతీయ రహదారిపై నడిచే సమయంలో అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

- చెన్న కేశవరావు, రూరల్ సీఐ, తుని

కార్తికంలో భక్తులకు పకడ్బందీగా ఏర్పాట్లు


అధికారులు, వైదిక బృందంతో చర్చిస్తున్న ఈవో రామచంద్రమోహన్

అన్నవరం, న్యూస్‌టుడే: రానున్న కార్తిక మాసంలో సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఈవో కె.రామచంద్రమోహన్ ఆదేశించారు. కార్తికమాసంలో ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఇంజినీర్లు, ఏఈవోలు, సూపరింటెండెంట్లు, వైదిక బృందంతో ఆయన సమీక్షించారు. నవంబరు 13న తెప్పోత్సవం సందర్భంగా పంపా సరోవరం చెంతనే చేపట్టాల్సిన ఏర్పాట్లు, హంస వాహనం సిద్ధం చేయడంపై చర్చించారు. 15న గిరిప్రదక్షిణ మహోత్సవానికి సుమారు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలు, తాగునీరు, ఆహారం అందించడం, భద్రత, వైద్యసేవలు తదితరాలపై చర్చించారు. నవంబరు 1 నుంచి డిసెంబరు 1 వరకు కార్తికంలో దశమి, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి, సోమవారాల్లో రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు, దర్శనాలు, వ్రతాల నిర్వహణపై సమీక్షించారు. వ్రతనిర్వహణలో తెల్లవారుజామునే వ్రతాలు, సత్యదేవుని దర్శనం ప్రారంభించడానికి ప్రణాళిక చేశారు. రవాణా, భద్రత, వసతి, భక్తుల పుణ్యస్నానాలు, దర్శనాలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మరోసారి ఆయా అంశాలపై చర్చిస్తామని అధికారులు తెలిపారు.

బాలలు విద్యకు దూరం కాకూడదు


శిరస్త్రాణం అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

దానవాయిపేట (రాజమహేంద్రవరం): ప్రాథమిక విద్యకు దూరమవుతున్న బాలలను గుర్తించి, వారిని బడిలో పనికి కాకుండా చర్యలు ముమ్మరం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, కనీసంకూడా పొందని బాలల కోసం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో డీఎల్ఎస్ఏ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలంతా విద్యాభ్యాసానికి దూరం కాకుండా చూడాలన్నారు. వారి హక్కులను భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో పలువురు ద్విచక్ర వాహనదారులకు న్యాయమూర్తి చేతుల మీదుగా శిరస్త్రాణాలు పంపిణీ చేశారు.

కల్లుగీత కార్మికులకే మద్యం దుకాణాలు

మలికిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ గుర్తింపు ఉన్న కల్లుగీత కార్మికులకే మద్యం దుకాణాలను ఆవకాశం కల్పించాలని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కామన చంద్రరావు, కడలి నాగేశ్వరరావు, కాగితపు వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రం అందజేసినట్లు కార్యదర్శి నాగేశ్వరరావు శనివారం మలికిపురంలో విలేకర్లకు చెప్పారు. మద్యం నూతన విధానంలో పది శాతం దుకాణాలను కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన నేపథ్యంలో వాటిని దక్కించుకునేందుకు బినామీలు ప్రయత్నాలు చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. గత సంవత్సరం మే 1 నుంచి తమ సభ్యులకు అధికారిక గుర్తింపు కార్డులు, ప్రయత్నాలు ఇవ్వలేదన్నారు. కొందరు సభ్యుల నుంచి వాటిని తీసుకుని మద్యం టెండర్లు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం దుకాణాలు కేటాయింపుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరును విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు దసరా సెలవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు ఆదివారం నుంచి ఈ నెల 13 వరకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ట్రిపుల్‌ఐటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు శనివారం స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ మేరకు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి సంబంధించిన బస్సులతో విద్యార్థులను పంపేలా ఏర్పాటు చేశారు. అలాగే క్యాంపస్ నుంచి కడప, పులివెందుల, రాయచోటి, అనంతపురం, తిరుపతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సెలవులు ముగిసిన విద్యార్థులు ఈ నెల 14న ఆయా క్యాంపస్‌లకు చేరుకోవాలని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంధ్య అమరేంద్రకుమార్ పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి దాతల సేవలు ఎనలేనివి

అంగరలో రూ.75 లక్షలతో నిర్మించిన పీహెచ్‌సీ ప్రత్యేక బ్లాక్ ప్రారంభం


బలుసు సుబ్బారావు సతీమణి వసుంధర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, వేగుళ్ల జోగేశ్వరరావు

అంగర, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి దాతలు చేస్తున్న సేవలు ఎనలేనివని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీలో బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు డా. బలుసు సుబ్బారావు తన భార్య వసుంధర జ్ఞాపకార్థం రూ.75 లక్షలతో నిర్మించిన ప్రత్యేక బ్లాక్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని, వసుంధర విగ్రహాన్ని ఆసుపత్రి ప్రాంగణంలో ఆవిష్కరించి, పూలదండలు వేసి నివాళి అర్పించారు. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ డా. సుబ్బారావు గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో దాతలు సమకూర్చిన విద్య, వైద్య సదుపాయాలను గ్రామస్థులంతా వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ పుట్టిన గ్రామం అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్న సుబ్బారావు ఆదర్శనీయులని స్ఫూర్తిదాయకమన్నారు. మండపేట లోని ఏరియా ఆసుపత్రికి కూడా కేంద్రంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించాలని కామినేని శ్రీనివాస్‌ను కోరారు. ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు మాట్లాడుతూ దాతల సమకూర్చిన వసతులకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావు దొరను కోరారు. అనంతరం బలుసు సుబ్బారావు 100వ జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు బలుసు ప్రతాప్, చంద్ర, కుసుమ, జానకిరామయ్యలను గ్రామస్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిక్కిన కృష్ణార్జున చౌదరి, రెడ్డి ప్రసాద్, నెక్కంటి బాలకృష్ణ, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జడ్పీటీసీ సభ్యుడు అబ్బు, సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, జత్తుగ మల్లిఖార్జునుడు పాల్గొన్నారు.


దాత నిర్మించిన ప్రత్యేక బ్లాక్

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు


క్రీడాకారుడి హైజంప్

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సందడిగా సాగుతున్నాయి. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో రెండోరోజు శనివారం అండర్-16, 18, 20 విభాగాల్లో లాంగ్ రన్, 4×100, 4×400 రిలే, మిక్స్‌డ్ రిలే పోటీలు, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్, హైజంప్ విభాగాల్లో పోటీలు జరిగాయి. విజేతలకు సంఘ కార్యదర్శి ఎన్.శివకుమార్, పాఠశాలల క్రీడల మాజీ కార్యదర్శి సింహాద్రి రావు తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలు వీరే: అండర్-20 విభాగంలో కాకినాడ జిల్లాకు చెందిన సీహెచ్ వెంకటరమణ 110 మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయ, 400 మీటర్ల హర్డిల్స్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అయిదు కిలోమీటర్ల పరుగులో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఎం.అనుపమ ప్రథమస్థానంలో నిలిచారు. అండర్-16 విభాగం 60 మీటర్ల పరుగులో కాకినాడ జిల్లాకు చెందిన ఎల్.హన్నా ఎలిజిబెత్ ద్వితీయ, జావెలిన్‌త్రోలో ఎస్.చాందిని ప్రథమ స్థానాలు పొందారు.


అండర్-20 4×400 రిలే విభాగంలో విజేతలు

రాజమాతంగి ఆరాధనతో స్వయం శక్తి

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: రాజమాతంగి(రాజశ్యామల) అమ్మవారు నీలి వర్ణంలో ఉంటారు. రాముడు, కృష్ణుడికి అమ్మ నుంచే నీలి వర్ణం సంక్రమించిందంటారు. అమ్మవారి కృపతో మనకు స్వయంశక్తి లభిస్తుందని శ్రీపీఠం అధిపతి స్వామి పరిపూర్ణానంద సరస్వతి తెలిపారు. పీఠంలోని ఐశ్వర్యాంబిక అమ్మవారిని శనివారం రాజమాతంగిగా అలంకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాలల్లో మూడో రోజు పెద్దసంఖ్యలో మహిళలు లక్ష నిమ్మకాయలతో పూజలు నిర్వహించారు. గోశాల ప్రాంగణానికి అయోధ్య రామయ్యకు అలంకరించేందుకు 14 కేజీల వెండి, కేజీ బంగారంతో తయారుచేయించిన విల్లంబులను తీసుకురాగా భక్తులు దర్శించుకున్నారు. డీఎస్పీ రఘువీర్‌విష్ణు పర్యవేక్షణలో సీఐలు పెద్దిరాజు, చైతన్యకృష్ణ, రామారావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.


శ్రీపీఠంలో విల్లంబులు చూపుతున్న స్వామిజీ

జిల్లా అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంఘ ఎన్నిక


ఎన్నికైన ఉమ్మడి జిల్లా అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా యాతం సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. శనివారం కాకినాడ ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ భవనంలో సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఎన్నికల అధికారిగా పి.బాలకృష్ణ, సహాయ ఎన్నికల అధికారులుగా గణేష్, సప్తగిరి, పీవీవీ సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణదొర, కార్యదర్శిగా జీవీ మోహన్, జాయింట్ సెక్రటరీగా ఆకుల నరేష్‌కుమార్, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, సలహాదారుగా మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు, అభినందనలు తెలిపారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, నాయకులు కేఎస్ఎన్ మూర్తి, డీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా పెద్దకాపు బాధ్యతల స్వీకరణ



మలికిపురం: మార్క్‌ఫెడ్ డైరెక్టరుగా మలికిపురం గ్రామానికి చెందిన జనసేన నియోజకవర్గ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు విజయవాడలోని మార్క్‌ఫెడ్ కార్యాలయంలో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విషయాన్ని ఆయన స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను పెదకాపు మర్యాదపూర్వకంగా కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి చిత్రపటం అందజేసి సత్కరించారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

డివిజనల్ కార్యాలయంలోనే గ్రీవెన్స్ సెల్

కొత్తపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం వీసీ వంటి కార్యక్రమాలు ఇకపై డివిజనల్ కార్యాలయంలో నిర్వహిస్తామని ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు. అధికారులు, డివిజనల్ స్థాయి అధికారులు సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

విద్యుత్తు సమస్యలపై వినతి

అంబాజీపేట: మండలంలోని గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడటంతో పాటు లోవోల్టేజీ సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కరించాలని కోకో సీడ్ చైర్మన్ ఆకుల బలరామ్మూర్తి డిమాండ్ చేశారు. మూడు రోజులుగా విద్యుత్తు సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని సీఎండీకి ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రం పంపారు.

చైర్మన్‌ను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

ఆలమూరు: రాష్ట్ర లిడ్ క్యాప్ లెదర్ టెక్నాలజీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో శనివారం కొత్తపేట నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ముల నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో చైర్మన్ కలిసి సత్కరించారు. నేదునూరి వీర్రాజు, కౌవుజు శ్రీనివాస్, సవరపు శ్రీనివాస్, బాబుజీ పాల్గొన్నారు.



చైర్మన్‌ను సత్కరిస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం

కాలనీలో ముంపు నీటి మళ్లింపు

మలికిపురం: ఇటీవల కురిసిన వర్షాలకు తూర్పుపాలెంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి నిల్వ ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి గుబ్బల మురళి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి ఎస్.డీప్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించారు. వెంటనే జేసీబీతో ముంపు నీటిని మళ్లించి చర్యలు చేపట్టారు.

వీధి దీపాలను మరమ్మతులు

రావులపాలెం పట్టణం: రావులపాలెంలో జాతీయ రహదారి నుంచి కొమరాజులంక అగ్రహారం వెళ్లే రోడ్డులో వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

అయినవిల్లి: ఇటీవల కురిసిన వర్షాలకు అయినవిల్లిలోని పలు వీధుల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని స్థానికులు తెలిపిన పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావుకు తెలియజేయగా స్పందించి మరమ్మతులు చేయించారు.

పరిసరాలు శుభ్రం

అంబాజీపేట: అమ్మవారితోట, సూర్యనారాయణకాలనీతో పాటు పలు ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి పితాని మంగాదేవి, కార్యదర్శి పిచ్చుక శంకరబ్రహ్మాజీల వద్ద ప్రస్తావించగా స్పందించారు. ఆయా ప్రాంతాలను శుక్రవారం శుభ్రం చేయించారు.

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ పరిధి సిద్ధార్థనగర్ కాలనీ, రజకనగర్, పెదగరువు ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపాల కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు పలువురు గ్రామస్థులు తెలిపిన విషయాన్ని సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యవేణి దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించి, దోమల మందును పిచికారీ చేయించారు. ఉప సర్పంచి ప్రశాంతి, వార్డు సభ్యురాలు డి.పుష్పావతి సహకరించారు.



మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

ప్రకృతి సేద్యం.. పోషకాలు తథ్యం

● కషాయాలతో పంటల సాగు ● మహిళల ముందడుగు

న్యూస్‌టుడే – అంబాజీపేట

ప్రకృతి సిద్ధంగా లభించే వివిధ రకాల ఆకులు, కాయలు, పండ్లు, ఆవు పేడ, మూత్రం తదితర వస్తువులతో తయారు చేసిన కషాయాలను వినియోగించి ప్రకృతి సేద్యం చేస్తున్నారు... అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు, ముక్కామల, వక్కలంక, కె.వి.లంక గ్రామాల మహిళలు. ఏపీ కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ నేషనల్ ఫార్మింగ్ సహకారంతో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రసాయనాలు వినియోగించకుండా పలు రకాల పంటలు పండిస్తున్నారు. పంట ఏపుగా, బలంగా ఎదగడానికి ఘన, ద్రవ జీవామృతంతో పాటు తెగుళ్లు, పురుగుల నివారణకు పలురకాల ఆకులతో తయారుచేసిన నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, తూటికాడ, మారేడుపత్రి కషాయాలు, పంచగవ్యం, సప్తధాన్యకూర కషాయం, కోడిగుడ్లు, నిమ్మరసం సొంతంగా తయారు చేసి వినియోగిస్తున్నారు. గింజ నాణ్యత, బరువుతోపాటు అధిక దిగుబడి వస్తోందని మహిళలు చెబుతున్నారు. జిల్లాలో 14,914 మంది మహిళా రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు 13,969 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తున్నారు.



కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు

ఉచితంగా పంపిణీ



ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించి, భాగస్వాములను చేసేందుకు మేము పండించిన ఉత్పత్తులు, విత్తనాలను ఉచితంగా ఇస్తున్నాం.
- పులగుర్త విజయకుమారి, రైతు, వ్యాఘ్రేశ్వరం

ఆహారంలో పోషక విలువలు



ప్రకృతి సిద్ధంగా లభించే ఆకులతో తయారు చేసిన కషాయాలను వినియోగించి పండించే పంటల్లో పోషక విలువలు ఉంటాయి.
- నామాడి భవాని, రైతు, పుల్లేటికుర్రు

ఖర్చులు నామమాత్రం..



ఆకుకూరలు, కూరగాయలు, తీగ, దుంపజాతి పంటల సాగుకు ప్రకృతి పద్ధతిలో ఖర్చులు నామమాత్రంగానే అవుతాయి. పంట దిగుబడితోపాటు నాణ్యత బాగుంటుంది. - బీర రజని, రైతు, వ్యాఘ్రేశ్వరం

శిక్షణ ఇస్తున్నారు...



కషాయాలతో పంటలు సాగు చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. అవగాహన పెంచుకుంటే సొంతంగానే తయారు చేసుకోవచ్చు.
- చప్పిడి సత్యశ్యామల, రైతు, పుల్లేటికుర్రు

విజయభారతి మృతి తీరని లోటు

రాజోలు: ప్రముఖ రచయిత్రి బోయి విజయభారతి మృతి సాహిత్య లోకానికి తీరని లోటని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు అన్నారు. శనివారం కళాశాల తెలుగు విభాగంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. శైలజ, నాగరాజు పాల్గొన్నారు.

అధ్యాపకులకు యూటీఎఫ్ మద్దతు

మలికిపురం: జీతాల కోసం 25 రోజులుగా ఆందోళన చేస్తున్న మలికిపురం డిగ్రీ కళాశాల అధ్యాపకులకు యూటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. పలువురు నాయకులు శనివారం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. యూటీఎఫ్ నాయకుడు నల్లి మోహనరావు మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే అధ్యాపకులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వారికి జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అధ్వాన రహదారిపై అవస్థలు



మానేపల్లి కాలువగట్టు రోడ్డు ఇలా...

నాగుల్లంక నుంచి మానేపల్లి వరకు ఉన్న పంట కాలువ కుడివైపు గట్టు రోడ్డు అధ్వానంగా ఉంది. నాగుల్లంక, వాడ్రేవుపల్లి, మానేపల్లి గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న రోడ్‌ను కొంతమేర సిమెంట్ రహదారిగా అభివృద్ధి చేశారు. సుమారు 300 మీటర్లకుపైగా కంకర రోడ్డుగా ఉంది. వర్షాలకు ప్రజలు మరీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను మండల ఇంజినీరింగ్ అధికారి కె.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం



పూజల్లో పాల్గొన్న భక్తులు

మందేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కొత్తపేట: మందపల్లిలో కొలువుదీరిన మందేశ్వరస్వామికి శనివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అభిషేకాల ద్వారా రూ.99,245.. ప్రసాద విక్రయాలు, విరాళాల ద్వారా రూ.18,745 మొత్తం రూ.1.17 లక్షల ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా సత్సంగం

రాజోలు: విజయ దశమి పురస్కరించుకుని శనివారం రాజోలులో దత్తసాయి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం, వేంకటేశ్వరస్వామి వారికి తులసీదళాలతో అర్చన, గోవింద నామాల పారాయణం చేశారు. అనంతరం బాబావారి సత్సంగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

వొకేషనల్ కోర్సులు ప్రారంభించాలని వినతి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వొకేషనల్ కోర్సులు పరిమితంగా ఉన్నాయని, పారామెడికల్ కోర్సులు ప్రారంభించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు యువత వినతి పత్రం అందించారు. కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో యువత రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఎమ్మెల్యేని కలిశారు. ఇంటర్ కళాశాల డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రాష్ట్ర పునర్నిర్మాణమే చంద్రబాబు లక్ష్యం



రావులపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

రావులపాలెం పట్టణం, ఆలమూరు, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని కాపు కల్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల రాంబాబు, ఆలమూరు కొత్తూరు సెంటర్‌లోని ఎస్‌జేఆర్ కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో రెండు మండలాల కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండారు, డీసీఎమ్మెస్ మాజీ అధ్యక్షుడు కె.వి.సత్యనారాయణ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సమష్టి కృషితోనే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. జక్కంపూడి వెంకటస్వామి, కాసా విజయసాగర్, మేడపాటి కాసురెడ్డి, ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్, కప్పల సునీల్, సిద్ధిరెడ్డి శ్రీను, నందం సత్యనారాయణ, నాగిరెడ్డి వెంకటరత్నం, దొంగ భాస్కరరావు, గురవయ్యనాయుడు, కోట వెంకటేశ్వరరావు, బులికొండా రెడ్డి, ప్రభాకర్‌రావు, తాడి శ్రీనివాస్‌రెడ్డి, దండంగి మమత తదితరులు పాల్గొన్నారు.

సంఘ అభివృద్ధికి కృషి

ఆత్రేయపురం: ర్యాలి గ్రామ ఎస్సీ సొసైటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావును ఆయన స్వగృహంలో కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కప్పల ఇజ్రాయిల్, సభ్యులు పాలంగి రవిచంద్ర, పొడుగుమాటి ప్రసాదు, ఉండ్రు బాలకృష్ణ, రావి లక్ష్మణ్, కటారి శాంతరత్నం, కాళిదాసు పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దుస్థితిలో గ్రామ చావిడి



రాజోలులో ఉన్న 50 ఏళ్ల నాటి గ్రామచావిడి శిథిలస్థితికి చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై మొక్కలు మొలిచి శ్లాబు పెచ్చులు ఊడుతున్నాయి. గ్రామ కచేరీగా పిలిచే ఈ భవనాన్ని అప్పట్లో వీఆర్వో కార్యాలయంగా ఉపయోగించారు. భవనం శిథిలం కావడంతో గత పది ఏళ్ల నుంచి నిరుపయోగంగా ఉంది. ఇటీవల ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దీన్ని పరిశీలించారు. దుస్థితికి చేరిన దీన్ని తొలగించి అన్న క్యాంటీన్ కోసం కొత్త భవనం నిర్మించే యోచనలో ఉన్నట్లు సమాచారం. – న్యూస్‌టుడే, రాజోలు

తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం



శశిరేఖను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

రాజోలు: ఇటీవల అసోంలో జరిగిన తైక్వాండో పోటీల్లో తాటిపాక వేద జూనియర్ కళాశాల విద్యార్థిని యెరుబండి శశిరేఖ కాంస్య పతకం సాధించిందని విద్యా సంస్థల కార్యదర్శి రవికుమార్ తెలిపారు. దీంతో పాటు జిల్లాస్థాయిలో స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన పోటీల్లో బంగారు పతకం సాధించిందని చెప్పారు.

రేపు మలికిపురంలో శాంతి ర్యాలీ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఇక్కడి నుంచి ఇజ్రాయిల్ వెళ్లి అనేక మంది ఉపాధి పొందుతున్నారని, వారికి అక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాక వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు అన్నారు. శనివారం గొంది గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7న మలికిపురంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా హాజరుకావాలని కోరారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవ రాజేంద్రప్రసాద్, కేశవశెట్టి, దొండపాటి బానోజీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

పంటల యాజమాన్యంపై రైతులకు శిక్షణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: సార్వా వరి సాగులో యాజమాన్య విధానాలను రైతులు కచ్చితంగా పాటించాలని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ) సహాయ సంచాలకుడు ఎ.రాజశేఖర్ అన్నారు. నగరంలో శనివారం జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పంటపై ఎండు తెగులు అధికంగా ఉన్నందున నత్రజని ఎరువులను తగ్గించి పొటాష్ వేసుకోవాలన్నారు. డ్రోన్‌ను ఉపయోగించి మందులను పిచికారీ చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సర్పంచి జాలెం రమణకుమారి, పి.గన్నవరం ఏడీ రామ్మోహనరావు, ఏవోలు జె.మనోహర్, బి.మృదుల, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు అంబాజీపేట-గన్నవరం రహదారి నిర్మాణం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: అంబాజీపేట-గన్నవరం (ఎ-జి) రాష్ట్ర రహదారి అభివృద్ధికి ఎట్టకేలకు అధికారులు చర్యలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తొలుత రూ. 8 కోట్లు కేటాయించింది. సంబంధిత సిబ్బంది శనివారం రహదారి కొలతలు తీశారు. పి.గన్నవరం నుంచి సుమారు పది కిలోమీటర్ల మేర సిమెంట్ రహదారిగా అభివృద్ధి చేస్తారు. సుమారు ఏడు కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారితో పాటు మరో అయిదు రోడ్లు కలిపి రూ.32 కోట్లతో అభివృద్ధి చేసేందుకు రెండేళ్ల క్రితమే నిధులు మంజూరయ్యాయి. టెండరు ఖరారైన గుత్తేదారుకు సుమారు రూ.70 కోట్ల బిల్లులు గత వైకాపా ప్రభుత్వం చెల్లించకపోవడంతో పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. ఈ రహదారి దుస్థితిని 'ఈనాడు' పలు కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. విజయదశమి వెళ్లిన తరువాత రహదారి పనులు మొదలు పెడతామని ర.భ.శాఖ డీఈఈ జి.రాజేంద్ర తెలిపారు. పోలీసు స్టేషన్ దాటిన తరువాత నుంచి పోతవరం గణేష్‌నగర్ కూడలి వరకు సుమారు 450 మీటర్ల మేర రహదారి బాగా కుంగిపోవడంతో వెట్‌మిక్స్‌తో చదును చేసి తరువాత రిటైనింగ్‌వాల్ నిర్మిస్తామన్నారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ

కొత్తపేట: తోటి విద్యార్థిని కత్తితో గాయపరిచిన ఘటన విశ్వకవి వేమన డిగ్రీ కళాశాలలో చోటుచేసుకుంది. కొత్తపేట అదనపు ఎస్సై ఎన్‌వి.త్రిమూర్తుల వివరాల ప్రకారం.. కళాశాలలో శనివారం ఫేర్‌వెల్ పార్టీలో బీఏ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒక విద్యార్థి తన సోదరుడిని ఫోన్ చేసి రప్పించగా అతను కత్తితో ఒకరి భుజంపై గాయపరిచాడు. తీవ్రంగా గాయపడిన సింహాద్రిని తోటి విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్సై తెలిపారు.



పాశర్లపూడిబాడవలో...



రాజోలులో...



గుడిమెళ్లంకలో అన్నపూర్ణదేవిగా...



పల్లిపాలెం కనకదుర్గ ఆలయంలో మహిళల కుంకుమ పూజలు

బంగారు తల్లి.. భక్తుల కల్పవల్లి

సకల సింగారాలతో మెరిసిపోతున్న దుర్గమ్మవారి రూపాలు భక్తులను ఆధ్యాత్మికోత్సాహంతో అలరిస్తున్నాయి. దసరా ఉత్సవాల్లో మూడో రోజైన శనివారం గ్రామాల్లో అన్నపూర్ణాదేవి, గాయత్రీదేవి అలంకరణల్లో అమ్మవార్లు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన, పుష్పార్చన, లలితాసహస్రనామ పారాయణం నిర్వహించారు. పలు ఆలయాల్లో శతచండీయాగాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు, సఖినేటిపల్లి, మలికిపురం, అయినవిల్లి, అంబాజీపేట, పి.గన్నవరం, రావులపాలెం గ్రామీణం, ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం పట్టణం



ఆలమూరులో బంగారుపాపమ్మ



రావులపాలెంలో...



కొత్తపేటలో



అయినవిల్లిలో..



అంబాజీపేటలో



రావులపాలెం గ్రామీణం: స్వామి, అమ్మవార్లు




పప్పులవారిపాలెంలో కుంకుమ పూజలు

ఎంపీడీవోలు బాధ్యతల స్వీకరణ

పి.గన్నవరం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పి.గన్నవరం, ఆత్రేయపురం ఎంపీడీవోలుగా కె.వి.ప్రసాద్, బీకేఎస్‌ఎస్ వెంకట్‌రామన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రసాద్ జంగారెడ్డిగూడెం నుంచి, వెంకటరామన్ గండేపల్లి నుంచి బదిలీపై వచ్చారు. ఎంపీడీవోలు ఎం.భారతి పి.గన్నవరం నుంచి సీతానగరం, నాతి బుజ్జి ఆత్రేయపురం నుంచి గండేపల్లికి బదిలీపై వెళ్లారు.



ప్రసాద్



వెంకట్ రామన్

భక్తిప్రపత్తులతో ఉర్సు ఉత్సవం



కొమరాడలో ఉర్సు ఉత్సవంలో గంధాన్ని ఊరేగిస్తున్న ముస్లింలు

మామిడికుదురు: కొమరాడలో ముస్లిం భక్తులు ఉర్సు ఉత్సవాన్ని శనివారం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సయ్యద్ మహ్మద్ ఖాదర్‌షరీఫ్, హాజీ మస్తాన్‌బాబా ప్రార్థన స్థలం వద్ద కార్యక్రమం నిర్వహించారు. హజ్రత్ మహబూబ్ సుబహనీ, కరీముల్లాషా ఖాదరి వార్ల ఉర్సు ఉత్సవంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఫకీర్ల సమ్మేళనంతో పవిత్ర గంధాన్ని ఊరేగించారు. ఖురాన్ పఠనం అనంతరం అంతా నమాజ్ చేశారు. భక్తులకు అన్నసమారాధన జరిగింది. ప్రార్థన స్థలం ధర్మకర్త ఎండీవై షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లి-నరసాపురం రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముకరమ్ హుస్సేన్

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోటిపల్లి-నరసాపురం రైల్వే ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి కోనసీమ ప్రజల చిరకాల కోరికను సాకారం చేయాలని తెదేపా ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముకరమ్‌హుస్సేన్ అన్నారు. నగరంలో ముస్లిం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. అమలాపురంలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అమలాపురం ఎంపీ హరీశ్‌మాథుర్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసి రైల్వే ప్రాజెక్టు పరిస్థితిని తెలియజేసి సత్వర కార్యాచరణ చేయాలని కోరడం శుభ పరిణామమన్నారు. మీర్‌అబ్రార్ హుస్సేన్, మీర్ కరంఅలీ, ఎం.కె.అబ్బాస్, ఆగా హుస్సేన్ ఇలియాస్ అలీ పాల్గొన్నారు.



ఆలయంలో చిన్నారుల నృత్యాలు

నృత్యకేళీ.. ఆనందాల రంగేళి

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి కళావేదికపై శనివారం రాత్రి ఏర్పాటుచేసిన నృత్య పోటీలు అలరించాయి. హైదరాబాద్‌లోని పలు కళాశాల విద్యార్థినులు ఆలయం వద్ద ప్రదర్శనలిచ్చారు. తమ కళా నైపుణ్యాలతో నృత్యాలు చేస్తూ భళా అనిపించారు. జానపద గీతాలనూ అభినయం చేశారు. వేంకటేశ్వర కల్యాణం అంశంపై ప్రదర్శించిన నృత్య రూపకం మనసును హత్తుకునేలా సాగింది. ప్రదర్శనలిచ్చిన వారికి దేవస్థానం పర్యవేక్షకులు రాంబాబు, శ్రీనివాస్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

భవనం శిథిలం.. సేవలు గగనం

వైద్యుడు లేక పశుపోషకుల ఇబ్బందులు

న్యూస్‌టుడే – పి.గన్నవరం

నియోజకవర్గ కేంద్రం పి.గన్నవరంలో ప్రాంతీయ పశువుల ఆసుపత్రికి వైద్యుడు లేకపోవటంతో పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆసుపత్రిని 2017లో తెదేపా ప్రభుత్వం ప్రాంతీయ పశువుల ఆసుపత్రిగా ఉన్నతీకరించి ఎ.డి. పోస్టు మంజూరు చేసింది. ఇక్కడి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఏరియా ఆసుపత్రి వైద్యులుగా పనిచేస్తూ పి.గన్నవరం, అంబాజీపేట మండలాల పరిధిలో విధులు నిర్వర్తించాలి. ఇంతటి ప్రాధాన్యమున్న సహాయ సంచాకులు 20 నెలల క్రితం డిప్యుటేషన్‌పై వేరే జిల్లాకు వెళ్లారు. అప్పటి నుంచి అమలాపురం ఎ.డి. ఇక్కడ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన మూడు రోజులకోసారి వచ్చి పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. రెండు మండలాల్లో ఆవులు, గేదెలు కలిపి 20 వేలకుపైగా, గొర్రెలు, మేకలు, కోళ్లు, పెంపుడు కుక్కలు వేల సంఖ్యలో ఉన్నాయి. శిథిల భవనంలో ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.



ఇరుకు గదిలో ల్యాబ్, మందులు

నాలుగు దశాబ్దాలు దాటిన భవనం..

పశువుల ఆసుపత్రి భవనం నిర్మించి సుమారు 40 సంవత్సరాలు కావడంతో శిథిలావస్థకు చేరింది. వర్షం నీరు లీకై లోపలకు వస్తోందని సిబ్బంది తెలిపారు. ఏరియా ఆసుపత్రికి అనుగుణంగా నూతన భవనాన్ని పూర్తిస్థాయి వసతులతో నిర్మించాల్సి ఉంది. ఏడీ కార్యాలయం, ల్యాబ్, మందులకు ప్రత్యేక గదులు నిర్మించాల్సిన అవసరం ఉంది.

ఏడీ నియామకానికి చర్యలు..

ఇక్కడ పనిచేస్తున్న ఏడీ 20 నెలల కిందట డిప్యుటేషన్‌పై వేరే జిల్లాకు వెళ్లారు. ఆయనను తిరిగి ఇక్కడ నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కూడా ఈ అంశాన్ని మా దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– డాక్టర్ వెంకట్రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

డ్రెయిన్ తవ్వకం పనులను అడ్డుకున్న గ్రామస్థులు



మొగలికుదురు పరిధిలో నిలిపివేసిన డ్రెయిన్ తవ్వకం

మామిడికుదురు, న్యూస్‌టుడే: రాజోలు మండలం తాటిపాక నుంచి మామిడికుదురు మండలం మొగలికుదురు మీదుగా డ్రెయిన్ తవ్వుతుండగా పంచాయతీ సభ్యులు, స్థానికులు శనివారం అడ్డుకున్నారు. శ్మశానికి వెళ్లే మార్గంతోపాటు పరిసరాలు అస్తవ్యస్తంగా మారిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొగలికుదురు పంచాయతీ పాలకవర్గంతో చర్చించకుండా ఏకపక్షంగా పనులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే తాటిపాక మార్కెట్ వెనుక వైపు నుంచి మురుగు, వ్యర్థాలు శ్మశాన స్థలంలోకి రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నందున దానిని కూడా మూసి వేయించేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. సర్పంచి కడి అరుణకుమారి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

మందేశ్వరస్వామికి పూజలు

కొత్తపేట: మందపల్లిలో కొలువుదీరిన మందేశ్వరస్వామికి శనివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అభిషేకాల ద్వారా రూ.99,245.. ప్రసాద విక్రయాలు, విరాళాల ద్వారా రూ.18,745 మొత్తం రూ.1.17 లక్షల ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు.

సర్పంచులకు శిక్షణ తరగతులు

అల్లవరం: పారిశుద్ధ్యం నిర్వహణపై సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఈ నెల 7, 8 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కృష్ణ మోహన్ తెలిపారు. ✦ మండలం విస్తరణ అధికారిగా యు.నాగేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

పీఈటీ ప్రతిభ

ఉప్పలగుప్తం: గుంటూరులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ ఒలింపిక్స్‌లో ఉప్పలగుప్తం మండలం వాసాలతిప్ప వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లాడి సురేష్‌బాబు ప్రత్యేక ప్రతిభ కనబరిచాడు. శనివారం జరిగిన 100 మీటర్ల పరుగులో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి యూటీఎఫ్ నాయకుల చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. సురేష్‌ను హెచ్ఎం ఎన్‌వీవీ సత్యనారాయణ, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ రాంబాబు గ్రామస్థులు అభినందించారు.


పతకాలు అందుకుంటున్న సురేష్

సెలవుల్లో చరవాణికి దూరంగా..

పాఠశాలలో పుస్తకాలతో కుస్తీ.. ఇంటికి వస్తే చరవాణి(సెల్‌ఫోన్)తో దోస్తీ.. ఇదీ ప్రస్తుతం ఎక్కువ మంది పిల్లల తీరు. దసరా సెలవులకు ఇంటి వద్దనే ఉంటున్న నేపథ్యంలో ఈ అలవాటు మరింత ఎక్కువ అవుతోంది. ఈ నేపథ్యంలో పిల్లలు ప్రత్యామ్నాయ అంశాలపై దృష్టి మరల్చేలా చూడాలని నిపుణులు చూస్తున్నారు. మైదానాల వైపు పిల్లలను నడిపించేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సూచిస్తున్నారు. పాఠ్యేతర పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలకు తీసుకెళ్లాలని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

మైదానం బాట పట్టిద్దాం

మైదానంలో నేర్చుకుందాం..

అమలాపురంలోని జి.ఎం.సి.బాలయోగి క్రీడా మైదానంలో క్రీడలు నేర్చుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇక్కడ పిల్లల కోసం బాస్కెట్‌బాల్, స్కేటింగ్, తైక్వాండో క్రీడల్లో ప్రావిణ్యం సాధించేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తున్నారు. క్రికెట్‌కు సంబంధించి నెట్ ప్రాక్టీస్ చేసుకునేందుకు అవకాశం ఉంది. పెద్దల కోసం వ్యాయామం చేసేందుకు జిమ్, ఉదయం, సాయంత్రం వేళల్లో షెటిల్ బాడ్మింటన్ క్రీడలను ఆడేందుకు అవకాశం కల్పిస్తున్నారు.


మెట్ల సత్యనారాయణరావు ఉద్యానంలో ఆడుకుంటున్న చిన్నారులు

పుస్తకాలు చదివిద్దామా..

దసరా సెలవుల్లో క్రీడలతోపాటు పుస్తక పఠనాన్ని పిల్లలకు ఓ అలవాటుగా మార్చాల్సిన అవసరం ఉంది. అమలాపురం పట్టణంలోని గాంధీబజార్‌లోని గ్రంథాలయంలో ఇప్పటికే పిల్లలకు ఎన్నో అంశాలను నేర్పిస్తుండగా.. అక్కడే పుస్తకాలు చదివేందుకు అవకాశం కల్పిస్తున్నారు.

అమలాపురం డివిజన్‌లో విద్యార్థులు

ప్రాథమిక	:	23,001
ప్రాథమికోన్నత	:	57,140
ఉన్నత	:	1,20,776
ఇంటర్మీడియట్	:	7,000

పురపాలక సంఘ పరిధిలో అశోక్‌నగర్, పిల్లల పార్కు వద్ద గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయి. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకోవచ్చు.

ఉద్యానాల్లో సేదతీరుదామా..

అమలాపురం పట్టణంలోని ఉద్యానాల్లో సేదతీరేందుకు చంద్రబాబు ఆరోగ్య ఉద్యానం, డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ఉద్యానాలు ఆహ్వానం పలుకుతున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచే ఆయా ఉద్యానాలు తలుపులు తెరిచి ఉండటంతో పెద్దలతో పాటు పిల్లలు సేదతీరుతున్నారు. అక్కడ పిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆట పరికరాలు అందుబాటులో ఉండటంతో వాటి వైపు అడుగులేస్తే ఎంతో ఉత్సాహంగా ఉండేందుకు అవకాశం ఉంటుంది.


బాలయోగి క్రీడా మైదానంలో బాస్కెట్‌బాల్ శిక్షణకు హాజరైన విద్యార్థులు

శిక్షణ ఇస్తున్నాం



జి.ఎం.సి.బాలయోగి క్రీడా మైదానంలో పిల్లలకు బాస్కెట్‌బాల్, స్కేటింగ్, తైక్వాండో క్రీడల్లో శిక్షణ ఇస్తున్నాం. ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ జరుగుతుంది. దసరా సెలవుల్లో పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-పి.ఎస్.సురేష్‌కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

అందుబాటులో పుస్తకాలు



ప్రథమశ్రేణి గ్రంథాలయంలో పిల్లలకు అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని చదవడం ద్వారా ఎంతో పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ సెలవుల్లో పిల్లలను గ్రంథాలయాలకు తీసుకొచ్చే విధంగా తల్లిదండ్రులు ఆసక్తి చూపాలి.

- జి.వి.ఆర్.ఎస్.హెచ్.కె.వర్మ, గ్రంథాలయ అధికారి, అమలాపురం

పట్టు తప్పితే.. పల్టీలే..!


మోటార్ సైకిల్ సాయంతో.. ప్రయాణం ఇలా..

సైకిళ్లపై వెళ్తున్న కొందరు ఇటీవల వాహనాలను పట్టుకుని ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. ఈ చిత్రంలో రెండు సైకిళ్లపై ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనాన్ని పట్టుకుని ముందుకు వెళ్తున్నారు. సైకిళ్లు తొక్కకుండా వెళ్తుండటం హాయిగా అనిపించినా.. ఏమాత్రం పట్టు తప్పినా ప్రమాదమే. ఎదురుగా వచ్చే వాహనాలతోనూ ప్రమాదం పొంచి ఉంది.

-న్యూస్‌టుడే, ముమ్మిడివరం

కొబ్బరి చిప్పలు.. కళాకృతులు


కొబ్బరి చిప్పలతో తయారుచేసిన ఆకృతులు


యేలూరి భాతిరాజు

అమలాపురంలోని నారాయణపేట గెల్లావారివీధికి చెందిన యేలూరి భాతిరాజు విశ్రాంత రైల్వే ఉద్యోగి. ఆయన కొబ్బరి చిప్పలు, రంగు రంగుల కాగితాలు, ఐస్‌క్రీమ్ పుల్లలతో కళాకృతులు తయారు చేస్తున్నారు. ఆయన చేతిలో రూపుదిద్దుకుంటున్న అలంకరణ సామగ్రి, పిల్లలు ఆడుకునే బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి. బంధుమిత్రుల పుట్టిన రోజు, ఇతర వేడుకలకు వాటిని బహుమతులుగా ఇస్తున్నారు.

-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

నీరు.. నింగి.. పాలనురుగు..


నీలిరంగులో ఉన్న ఆకాశం, నీరు

నీలి రంగులో నింగి, నీరు.. మధ్యలో కెరటాలు పాలనురుగును తరలిస్తున్న ఈ చిత్రం నీలరేవు సముద్రతీరంలో శనివారం ఉదయం కనిపించింది. పరిసరాల్లో ఆకాశం నీలి రంగులో మారి ఆ ఛాయలు నీటిపై పడటంతో కనుచూపుమేరలో నీరు సైతం అదేరంగులో కనిపిస్తోంది. పర్యాటకులు ఈ దృశ్యాలు ఆసక్తిగా తిలకించారు.

-న్యూస్‌టుడే, కాట్రేనికోన

రక్షణలేని ప్రయాణం

పల్లం నుంచి నీలరేవు వెళ్లే మార్గంలో ఉప్పుటేరుపై ఉన్న వంతెన రక్షణగోడ పాడయ్యింది. దీనిని సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆ మార్గంలో ప్రయాణించేవారికి ప్రమాదం పొంచి ఉంది. పట్టు తప్పితే ఉప్పుటేరులో పడాల్సిందే. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.


రక్షణగోడ పాడైన వంతెన

-న్యూస్‌టుడే, కాట్రేనికోన

బతుకమ్మ సంబరాలు

ఐ.పోలవరం: మురమళ్లలోని విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. వీరేశ్వరస్వామి ఆలయంలో మూడోరోజు చండీహోమం చేశారు. కేశనకుర్రు, కొమరగిరి గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


మురమళ్లలో మహిళల సందడి

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: చింతలమెరకలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విజయలక్ష్మీదుర్గ అమ్మవారి నూతన విగ్రహ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు శ్రీమాన్ సుదర్శనం వెంకట జనార్దనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీరమణారావు, వనచర్ల సత్యనారాయణ మూర్తి, సంసాని అర్జున, దుర్గాప్రసాద్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.


పూజలో భక్తులు

అసలే మలుపు.. ఆపై గుంతలు

చల్లపల్లిలోని రావిచెట్టు సెంటరు మలుపు వద్ద రహదారి గుంతలమయమై అధ్వానంగా మారింది. ఈ మార్గంలో చమురు సంస్థల లారీలు రోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు గోతులు పడి రాళ్లు తేలాయి. ఈ రహదారి నిర్మించాలని గ్రామస్థులు గతంలో నిరసన తెలిపినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. సుమారు పది గ్రామాల ప్రజలు ప్రయాణం సాగించే ఈ రోడ్డును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. సవరప్పాలెం నుంచి ఎస్.యానాం వరకు రహదారి నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు పంపినట్లు ర.భ.శాఖ ఏఈ అంబేడ్కర్ తెలిపారు.



-న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 గం॥ నుంచి మ॥ ఒంటి గంట మధ్య

అమలాపురం: 79811 19595, ముమ్మిడివరం: 80085 74166

స్పందనకు వందనం

చెత్త తొలగించారు

సమస్య: బలుసుతిప్పలో రోడ్డును ఆనుకుని చెత్త పేరుకుపోయింది. పంచాయతీ అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలి. - గ్రామస్థులు

పరిష్కారం: ఈ సమస్యను సర్పంచి మల్లాడి ఏడుకొండలు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు చేయించారు.

వెలిగిన వీధిదీపాలు

సమస్య: దొంతికుర్రు పరిధిలో పాఠశాల రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. -స్థానికులు

పరిష్కారం: సమస్యను పంచాయతీ సర్పంచి ఈశ్వరి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో వీధిదీపాలకు మరమ్మతులు చేయించారు.

పైపులైనుకు మరమ్మతులు

సమస్య: కాట్రేనికోనలో తాగునీటి కొళాయి పైపులీకవుతుంది. మరమ్మతులు చేపట్టాలి. -గ్రామస్థులు

పరిష్కారం: ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో పైపులైనుకు మరమ్మతులు చేయించారు.

సమస్య: అమలాపురం కాలేజీరోడ్డు చెత్తతో నిండి అపరిశుభ్రంగా ఉంది. -వెంకటరాజు, వ్యాపారి.

సమస్య: అమలాపురం విత్తనాలవారి కాలవగట్టు శివారు మురుగుకాలువపై పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో మురుగు ముందుకు కదలక ఇబ్బంది పడుతున్నాం. - హిమప్రకాష్, స్థానికుడు

సమస్య: అమలాపురం యర్రమిల్లివారివీధిలో రోడ్డు మురుగుకాలువలో పూడికలు తొలగించక అస్తవ్యస్తంగా తయారైంది. - ఎం.సుబ్బారావు, స్థానికుడు

పరిష్కారం: ఈ సమస్యలను ఆయా వార్డు సచివాలయ కార్యదర్శులకు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. ఆ ప్రాంతాలను శుభ్రం చేయించారు.

-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం, కాట్రేనికోన

అమ్మ రూపం.. దేదీప్యం


గాయత్రీదేవి రూపంలో శ్రీదేవి అమ్మవారు

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలో పలు అమ్మవారి ఆలయాలలో గాయత్రీదేవి, అన్నపూర్ణాదేవి రూపంలో శనివారం దర్శనమిచ్చారు. భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. శ్రీదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో, గోల్డ్‌మార్కెట్ శ్రీకామాక్షీ ఏకాంబరేశ్వరదేవి ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ● యానాంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● ముమ్మిడివరం మండలం గోదశివారిపాలెం, లక్ష్మీదేవిలంక, ఠాణేలంక, పల్లవారిపాలెం, క్రాపచింతలపూడి తదితర ప్రాంతాల్లోని మండపాల్లో అమ్మవారి భక్తులు పూజలు నిర్వహించారు. అనాతవరం, అయినాపురం, సీహెచ్ గున్నేపల్లి, కొత్తలంక, చినకొత్తలంక, గాడిలంక తదితర గ్రామాల్లోని విజయదుర్గ అమ్మవారి ఆలయాల్లో కుంకుమార్చనలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే బృందం


అమలాపురం గోల్డ్ మార్కెట్ కామాక్షీ ఏకాంబరేశ్వరదేవి ఆలయం వద్ద తెదేపా నాయకులు, నిర్వాహకులు


యానాంలో శారదా దేవి అమ్మవారు




అన్నపూర్ణాదేవిగా వాసవీమాత, కామాక్షీ ఏకాంబరేశ్వరదేవి, బాలాత్రిపుర సుందరీదేవి


వేట్లపాలెంలో..


ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో కామేశ్వరి అమ్మవారు


అమలాపురం నల్లావీధిలో శ్రీవిజయదుర్గ అమ్మవారి ఊరేగింపు

వ్యాయామంతో ఆరోగ్యం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం, సరైన నిద్ర, నిత్య వ్యాయామం అవసరమని ప్రపంచ బాడీబిల్డింగ్ విజేత ఆరంభం బాబీసింగ్ అన్నారు. అమలాపురంలోని జిమ్‌లో కోనసీమ బాడీబిల్డింగ్ అధ్యక్షుడు ఒంటెద్దు వెంకన్నాయుడు ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ బాడీ బిల్డర్స్ సంఘ అధ్యక్షుడు స్వామి రమేష్‌కుమార్‌ను, 8 సార్లు ప్రపంచ బాడీబిల్డింగ్ విజేత, మణిపూర్‌కు చెందిన బాబీను సంఘ సభ్యులు సత్కరించారు. పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షుడు యెనుమల పద్మరాజు, వాడపల్లి శ్రీనివాస్‌రాజు, గారపాటి చంద్రశేఖర్, వాసంశెట్టి నరేష్, గుబ్బల గణేష్, కంకిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


బాబీసింగ్‌ను సత్కరిస్తున్న పవర్‌లిఫ్టింగ్, వెయిట్‌లిఫ్టింగ్ సంఘ సభ్యులు

ఉపాధ్యాయులకు సన్మానం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అమలాపురంలోని పలువురు ఉపాధ్యాయులను శనివారం నాయకులు, విద్యార్థులు సన్మానించారు. గ్రంథాలయంలో ఉపాధ్యాయుడు నల్లా నరసింహమూర్తిని, సర్‌సీవీ రామన్ పాఠశాలలో డైరెక్టర్ రవణం వేణుగోపాలరావును లయన్స్‌క్లబ్ సభ్యులు, శ్రీవెంకటేశ్వర డిగ్రీకళాశాలలో ప్రిన్సిపల్ కరాటం మనోహర్, ప్రవీణ్‌ను విద్యార్థులు సత్కరించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అల్లవరం మండలం బోడసకుర్రుపాలేనికి చెందిన కడలి శ్యామ్ అనారోగ్యానికి గురికావడంతో శెట్టిబలిజ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందించారు. శెట్టిబలిజ హెల్పింగ్ హ్యాండ్స్ తరపున రూ.40వేలు, హైదరాబాద్‌కు చెందిన గుత్తుల మీరాకుమార్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.10వేలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్యామ్‌కు అందజేశారు. చెల్లుబోయిన శ్రీనివాసరరావు, కుడుపూడి బాబు, పిల్లి గంగాధర్, గొవ్వాల రాజేష్, సంసాని బులినాని పాల్గొన్నారు.

సహజసిద్ధ నిర్మాణాలు కనుమరుగేనా..

న్యూస్‌టుడే, కాట్రేనికోన

తుపానులు, ఉప్పెనల వంటి ప్రకృతి విపత్తుల నుంచి తీరంలో సహజ సిద్ధంగా ఏర్పడిన ఇసుక మేటలు ఎంతో రక్షణ ఇస్తుంటాయి. ఇలాంటివాటిని కాట్రేనికోనలోని తీర గ్రామాల్లో కనుమరుగు చేస్తున్న పరిస్థితులున్నాయి. బ్రహ్మసమేధ్యం పంచాయతీ పరిధి నీలరేవులో మూడు నాలుగేళ్లుగా రాత్రి వేళల్లో ఇష్టారీతిన ట్రాక్టర్లతో సీఆర్‌జడ్ పరిధిలోని బొండు ఇసుకను యథేచ్ఛగా తరలించారు. దాంతో ఇక్కడ అయిదారు అడుగుల ఎత్తున ఉన్న ఇసుక మేటలు చాలావరకు తరిగిపోయాయి. పరిసరాలను చూస్తుంటే ఇసుక తవ్విన గుంతలే కనిపిస్తున్నాయి. తీరంలో సహజ సిద్ధంగా ఏర్పడి తీర గ్రామాలకు ఇవి పెట్టనికోటగా రక్షణగా ఉంటున్నాయి. వీటిని ఇలాగే తొలగిస్తే భవిష్యత్తులో తీరానికి దగ్గరలోని గ్రామాలన్నీ ప్రకృతి ముప్పును ఎదుర్కొనే పరిస్థితులు ఉండవు. కూటమి ప్రభుత్వంలోనైనా సముద్రపు ఇసుక తరలిపోకుండా సంబంధిత అధికారులు అవసరమైన నిఘా ఉంచి, చర్యలు చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు కోరుతున్నారు. దీనిపై తహసీల్దారు సునీల్‌కుమార్‌ను వివరణకోరగా తీరంలో ఇసుకను తరలిస్తే ట్రాక్టర్లు, జేసీబీలు సీజ్ చేస్తామన్నారు. తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా పెట్టిస్తామని తెలిపారు.


నీలరేవులో ఇసుక మేటలు తొలగించిన ప్రాంతం

నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అభివృద్ధిలో వెనుకబడిన అమలాపురం నియోజక వర్గాన్ని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఇప్పటికే అమలాపురంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు కార్యాచరణ జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండల కేంద్రాల్లో మొదటి వారంలో పీజీఆర్ఎస్(గ్రీవెన్స్) ఏర్పాటు చేస్తామన్నారు. ఉప్పలగుప్తం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదికను ఆయన ప్రారంభించి అర్జీలను స్వీకరించారు. విద్యుత్తు 7, తాగునీరు 6, రెవెన్యూ 8, మండల పరిషత్తు 18, పంచాయతీరాజ్ 9, ర.భ.శాఖకు 3, మత్స్యశాఖకు 2, గృహనిర్మాణ శాఖకు 4, ఇరిగేషన్‌కు సంబంధించి రెండు అర్జీలు వచ్చినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎంఎల్ఎన్ మూర్తి తెలిపారు. ఆ అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మండల పార్టీ అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఎంపీపీ డి.వీర అచ్యుత జానకి, నిమ్మకాయల సూరిబాబు, చెల్లయ్య నాయుడు, రవణం మధు, చిక్కం భీముడు, కాసుబాబు, ఉమేష్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, సలాది శ్రీను, గొలకోటి చిన్నా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

✦ సవరప్పాలెం నుంచి ఎస్.యానాం వరకు అధ్వానంగా మారిన రహదారిని పునర్నిర్మించాలని ఎస్.యానాం మాజీ సర్పంచి లంకే భీమరాజు, నిమ్మకాయల చెల్లయ్యనాయుడు తదితరులు అర్జీ ఇచ్చారు.

✦ గ్రామంలో పందుల బెడద నుంచి విముక్తి కలిగించాలని, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కూనవరం సర్పంచి ఈశ్వరి, సత్యనారాయణ, ఆకుల బుజ్జి తదితరులు వినతి ఇచ్చారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

✦ కాలనీల్లో రహదారులను, విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని విలసవిల్లి ఎంపీటీసీ సభ్యురాలు సురేఖ, అజీజ్ తదితరులు ఫిర్యాదు ఇచ్చారు.

✦ పదేళ్ల క్రితం మంజూరు చేసిన ఇళ్లస్థలాలను లబ్ధిదారులకు అందజేయాలని చల్లపల్లి గ్రామస్థులు కోరారు.

✦ మండలంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు రైతులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆనందరావు అధికారులను ఆదేశించారు.

ఆలయంలో చోరీ

అమలాపురం పట్టణం: రోళ్లపాలెంలోని బుడగజంగాల పాలెంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. నగదు తీసుకున్న తర్వాత హుండీని పొలంలో పడేశారు. సర్పంచి మట్ట వైదేహి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యుదాఘాతంతో కార్మికుడికి గాయాలు

అల్లవరం: దేవగుప్తం పంచాయతీ పరిధిలో కాశీవారిపేటలో ఓ వ్యక్తి విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఆ ప్రాంతంలో విద్యుత్తు సమస్య తలెత్తితే లైన్‌మెన్ తన వద్ద విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్మికుడు వంశీని విద్యుత్తు స్తంభం ఎక్కించాడు. 11 కేవీ తీగ నుంచి విద్యుత్తు ప్రవహించడంతో అతడు స్తంభంపై నుంచి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అమలాపురం ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి..

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని శ్రీసుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయం ఎదురుగా శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో యువకుడు గాయాలపాలైనాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి కారును తప్పించే యత్నంలో జారిపడిపోయాడు. గ్యాస్ సిలెండర్లలోడుతో వెళ్తున్న లారీ వెనుక చక్రాలు అతని కాళ్లపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ స్పందించి బాధితుడిని ఆసుపత్రికి తరలించారు.

మండపేట
•మండపేట • రామచంద్రపురం

టెన్నీకాయిట్‌లో విద్యార్థుల ప్రతిభ



గోల్డ్‌మెడల్ సాధించిన గౌతమ్ సంజయ్

మండపేట గ్రామీణం: జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న 36వ టెన్నీకాయిట్ జాతీయ స్థాయి పోటీల్లో మండపేట మేరుల్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఎస్.గౌతమ్ సంజయ్, పి.శివకుమార్, బల్ల సత్యనారాయణలు ఇన్డివిజువల్, డబుల్ స్లో విభాగాల్లో ఇండియా నంబర్ వన్ స్థానాన్ని, గోల్డ్ మెడల్ సాధించినట్లు కోచ్ కంచే రమేష్ తెలిపారు. 23 రాష్ట్రాల క్రీడాకారులు పోటీపడినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫుడుపుల టీం చాంపియన్ షిప్‌లో 4వస్థానం సాధించగా ఓవరాల్ ఆల్ ఇండియా చాంపియన్‌షిప్ ఏపీ మూడో స్థానాన్ని కైవసం చేసుకుందని రమేష్ వెల్లడించారు.

రాయవరం ఎంపీడీవోగా కీర్తి స్పందన



రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఎస్. కీర్తి స్పందన శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామచంద్రపురం నుంచి రాయవరం బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు రాయవరం ఎంపీడీవోగా పనిచేసిన కొవ్వూరి నరేంద్రరెడ్డి బదిలీపై పెదపూడి మండలానికి వెళ్లారన్నారు. మండలంలో పారిశుద్ధ్య నిర్వహణ, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై దృష్టి సారిస్తానని కీర్తి స్పందన స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

దుర్గంధం భరించలేం..



సమస్య: రాయవరం మండలం సోమేశ్వరం నుంచి నరిఆవానిపాలెం రహదారి కూడలిలో చెత్తకుప్పలు వేయడం దుర్గంధభరితంగా ఉంది. దీంతో రహదారిలో వెళ్లే వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది. సమస్యను పరిష్కరించాలి.
- కె.వెంకటేశ్వరరావు, సోమేశ్వరం

సమాధానం: నరిఆవానిపాలెం వెళ్లే రహదారిలో చెత్తకుప్పలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
- పి.వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి, సోమేశ్వరం
- న్యూస్‌టుడే, రాయవరం

చెత్త తొలగించరూ..

సమస్య: మండపేట మండలం ఐడీ మేడపాడు పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ వీధిలో రహదారి పక్కన చెత్త పోస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుంది. సమస్య పరిష్కరించాలి.
- కె.రాంబాబు, ఐడీ.మేడపాడు

సమాధానం: చెత్తను తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- వి.అమర్‌నాథ్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, ద్వారపూడి

సమయం: ఉ. 10 గం. నుంచి మ. 12 గంట మధ్య మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు:
మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191

పేరుకే ప్రధాన తపాలా కార్యాలయం..
ఉన్నది అద్దె భవనం



రెండు దశాబ్దాలుగా ఈ అద్దె భవనంలో ఉంటున్న తపాలా కార్యాలయం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యంత ప్రయోజనకరమైన రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమైనది రామచంద్రపురం ప్రధాన తపాలా కార్యాలయం. రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌తో పాటు పీఎల్ఐలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎంతో మంది ఉద్యోగులు ఈ తపాలా కార్యాలయాల ద్వారా రూ.కోట్లు టర్నోవర్ చేస్తున్నారు. అంతటి ప్రధాన తపాలా కార్యాలయం గత 22 సంవత్సరాలుగా అద్దె భవనంలోనే కొనసాగుతుంది. రూ.కోట్లు విలువచేసే సొంత స్థలాలు



తోటవారి వీధిలో తపాలాశాఖ కార్యాలయం కోసం ఉన్న రూ.కోట్లు విలువ చేసే సొంత స్థలం

తోటవారి వీధికి ఆనుకుని రాజకోట ఎదుట ఉన్నా అద్దె భవనంలోనే కార్యాలయ కార్యకలాపాలు రెండు దశాబ్దాల కాలం నుంచి నెట్టుకొస్తున్నారు. పలుమార్లు ఇక్కడ పోస్టుమాస్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా.. కొత్త భవనం నిర్మించేందుకు స్థలం ఉందని విన్నవించినా పట్టింపు లేదని పలువురు ఖాతాదారులు వాపోతున్నారు. ఇదే నియోజకవర్గంలో ముగ్గురు మంత్రులుగా చేశారు. ఎంతో మంది ఎమ్మెల్యేలు మారారు. ఎంపీలు మారుతున్నారు. కాని తపాలా కార్యాలయానికి నూతన భవనం తేలేకపోయారని సర్వత్రా విమర్శలొస్తున్నాయి.

ఇవీ తపాలా కార్యాలయ కార్యకలాపాలు..

రామచంద్రపురం పట్టణ ప్రధాన తపాలా కార్యాలయానికి నెలకు రూ.18వేలు పైబడే అద్దె చెల్లిస్తున్నారు. పెన్షనర్లు, ఇతర అన్ని ఖాతాలు, ఎస్డీఈలు ఇలా మొత్తం రూ.10కోట్ల టర్నోవర్ జరుగుతుంది. దంగేరు, పామర్రు, కోటిపల్లి, ద్రాక్షారామ, మండపేట, ఉప తపాలా కార్యాలయాలు రామచంద్రపురం పరిధిలోనే పనిచేస్తాయి. వాటికింద 86 ప్రాంతీయ తపాలా కార్యాలయాలు పనిచేస్తున్నాయి. సుమారు 200 మంది ఉద్యోగులు లక్షలాది మంది ప్రజలకు సేవలందిస్తున్నారు. తపాలా శాఖకు సంబంధించి ప్రతీ లావాదేవీ రామచంద్రపురంలోనే జరగాలి. ఇటీవలే ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంకు ప్రారంభించారు. పేరుకు ప్రధాన తపాలా కార్యాలయమైనా కరెంటు పోతే ఉన్న జనరేటర్ మరమ్మత్తులు కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖాతాదారులు వాపోతున్నారు. ఇక స్టాకు పుస్తకాలు వేరే గదుల్లో భద్రపరుస్తున్నారు. సొంత స్థలం తోటవారి వీధిలో ఉన్నా నూతన భవనాన్ని నిర్మించలేకపోతున్నారు. ఇప్పటికైనా అద్దె బతుకులకు స్వస్తి పలికి సొంత భవనం నిర్మించేలా తపాలాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు. పోస్టుమాస్టర్ శ్రీనివాసరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను మరోసారి తీసుకెళ్తామని సమాధానమిచ్చారు.



వ్యాపారికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిన్నారులను వ్యాపార సంస్థల్లో చేర్చుకోవద్దు

మండపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నారులను వ్యాపార సంస్థల్లో పనికి చేర్చుకోకూడదని బాలకార్మికులను సహాయ కార్మిక అధికారి కాశీ శివనాగ మల్లేశ్వరరావు తెలియచేశారు. మండపేట మండలం పరిధి తాపేశ్వరం, ద్వారపూడి, పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మికశాఖ, పోలీస్, విద్యాశాఖ అధికారులు కలిసి బాలకార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు పర్యటించాయి. 18 సంవత్సరాల లోపు బాల, బాలికలను పనిలో అనుమతించేది లేదని, కచ్చితంగా చదువుకోవాలన్నారు. ఈశ్రమ కార్డుల గురించి వ్యాపారులకు అవగాహన కల్పించామన్నారు.

మండపేటలో ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలను తొలగిస్తున్న వార్డు ప్లానింగ్ సిబ్బంది

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డు, కేపీరోడ్డుపై ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో శనివారం జరిగింది. షాపుల బైట, డ్రైనేజీలపై ప్రకటన బోర్డులు, రేకుల షెడ్డులు, ఫ్లెక్సీలను వార్డు ప్లానింగ్ సిబ్బంది తొలగిస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా ప్రధాన రహదారులలో ప్రమాదాలు జరుగకుండా రహదారిపై ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నట్లు కమిషనర్ టి.వి రంగారావు తెలియజేశారు. ఇప్పటికే వ్యాపారులకు ఆక్రమణలు వేడివేత వాటిని వెంటనే తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రంగారావు తెలిపారు.

కంటి వైద్యసేవలు ఏమయ్యాయి: వెంకన్నబాబు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గతనెల సెప్టెంబరు మొదటి వారం నుంచి కంటి వైద్యసేవలు మండపేట సామాజిక ఆసుపత్రిలో లేవని జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు పేర్కొన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటి వైద్యానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రస్తుతం మండపేట సామాజిక ఆసుపత్రిలో నేత్ర వైద్య సేవలు లేక ఎంతోమంది ప్రైవేట్ కంటి ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. నేత్ర వైద్యంపై ఎమ్మెల్యే దృష్టిసారించి కంటి పరీక్ష కేంద్రాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని వెంకన్నబాబు డిమాండ్ చేశారు.



రాయవరం: అన్నపూర్ణాదేవిగా..



బాలాత్రిపుర సుందరీ అమ్మవారు



ద్రాక్షారామ: మాణిక్యాంబ అమ్మవారు



రామచంద్రపురం జ్ఞాన సరస్వతి



పామర్రు: కోటిపల్లి రాజరాజేశ్వరీ దేవి



మండపేట గ్రామీణం: నవదుర్గా అవతారాలతో విద్యార్థులు



పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద లక్షకుంకుమార్చన

అన్నపూర్ణమ్మా.. పూజలు అందుకోమ్మా..

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గాపీఠంలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో మూడవ రోజు విజయదుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మండపేట గ్రామీణం: ఎంపీఎస్ విద్యాసంస్థల్లో ముందస్తు విజయదశమి వేడుకలు జరిగాయి. చిన్నారుల 9రూపాల్లో ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ● ఏడిద పెద్దమ్మతల్లి ఆలయంలో లక్షకుంకుమార్చన కార్యక్రమం జరిగింది.

పామర్రు: దేవీ నవరాత్రుల్లో భాగంగా కోటిపల్లి రాజరాజేశ్వరీ దేవిని అన్నపూర్ణ రూపంలో అలంకరించారు.

ద్రాక్షారామ: ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని మూడోరోజు అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించారు.

అంగర: కపిలేశ్వరపురం మండలం అంగరలోని శ్రీమద్యాహ్నాపు అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతున్నాయి.

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణంలో అమ్మవార్లు అన్నపూర్ణమ్మగా భక్తులకు దర్శనమిచ్చారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని సేవ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: స్థానిక విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. సంఘ అధ్యక్షులు పట్నాల రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.రామమూర్తి, ఎన్.సత్యనారాయణమూర్తి, తదితరులు ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. 1950,1951 సంవత్సరంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని సేవ చేసిన ఉపాధ్యాయులను సంఘం తరపున సత్కరించారు. అంపోలు సత్యనారాయణ, పి.వి.ఎస్. ప్రసాద్, ఎ.ప్రభాకరరావు, వి.సత్యనారాయణ, కె.సూర్యభాస్కరరావు పాల్గొన్నారు.

అంగర: విద్యార్థుల బంగారు భవితకు, ఉన్నతికి ప్రధాన కారణం ఉపాధ్యాయులేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగర శ్రీసిద్ధార్థ కళాశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి, మొక్కలను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర, ఛైర్మన్ డా. దివ్యశేఖర్, కరస్పాండెంట్ వి.రాజా, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆహ్వానోత్సవం



ద్రాక్షారామ ఎస్.వి.డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ ఎస్.వి.డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అంకితభావంతో చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల కరస్పాండెంటు గంగుమళ్ల సోమేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాకోరాజు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం కోట రాజవైరి అక్విడక్ట్ ప్రాంతంలో మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొవ్వూరు కొత్తపేట వీధికి చెందిన కౌజు ఆనంద్(20) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి మోటారు సైకిల్‌పై యానాం నుంచి కోటిపల్లి వైపునకు ఆనంద్, రాబాక సందీప్‌లు వస్తున్నారు. అక్కడ మలుపు గమనించకపోవడంతో వాహనం అదుపుతప్పి గోడను బలంగా ఢీకొంది. ఆ ఘటనలో సందీప్ కాలువలో పడిపోగా ఆనంద్ తల వంతెన గోడకు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై షేక్ జానీబాషా తెలిపారు.

గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా: మంత్రి సుభాష్



మాట్లాడుతున్న మంత్రి సుభాష్

పామర్రు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని పాణింగిపల్లి, సత్యవాడ, తామరపల్లి గ్రామాల్లో శనివారం మన గ్రామం..మన సుభాష్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారన్నారు. కూటమి నాయకులు చిర్రా రాజకుమార్, ఎ.వి.రమణమూర్తి, తోట వెంకన్న, గన్ని శ్రీను, కె.మురార్జీ, తదితరులు పాల్గొన్నారు. ● కె.గంగవరం మండలం పాణింగిపల్లి గ్రామానికి చెందిన ఏడేళ్ల పాప పాము నవ్యశ్రీ కేన్సర్ వ్యాధితో బాధపడుతోంది. శనివారం పాణింగిపల్లి వచ్చిన మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆమె కుటుంబీకులు ఆదుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన ఆయన రూ.20వేల నగదును బాలికకు అందచేశారు.

ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

పామర్రు: కోటిపల్లి రేవు వద్ద ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థానికులు, భక్తులు ఉపక్రమించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ నిర్మాణానికి వీలుగా శనివారం భూమిపూజ చేశారు. ఆయన తండ్రి సత్యం, పలువురు భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పీడీఎస్‌యూ మాజీ నాయకులు రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామారావు శనివారం ఆవిష్కరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం మాట్లాడుతూ 1974 అక్టోబర్‌లో ఏర్పడిన పీడీఎస్‌యూ 2024 నాటికి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పీవోఎల్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, ఐఎఫ్టీయూ నాయకులు చింతా రాజారెడ్డి, పీడీఎస్‌యూ నాయకులు కరిపోతుల నవీన్ కుమార్, టి.తరుణ నరేంద్ర, మధు, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ఏడిదరోడ్డులో సాయిబాబా విగ్రహ పునఃప్రతిష్ట

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఏడిద రోడ్డులో సాయిబాబా ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమం శనివారం జరిగింది. ప్రత్యేక పూజాధికాలు అనంతరం వ్యాపార, రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు, అధికారులు

న్యాయ విజ్ఞానంపై మహిళలకు అవగాహన అవసరం

అంగర, న్యూస్‌టుడే: మహిళలందరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని పలువురు మహిళా న్యాయవాదులు అన్నారు. కపిలేశ్వరపురం వెలుగు కార్యాలయంలో శనివారం మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్లు విద్య, ప్రసన్నలు మహిళలకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. గృహ హింస నిరోధక చట్టం, నిర్భయ, వరకట్న నిషేధ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, పురుషులతో సమాన వేతనం తదితర అంశాలను వివరించారు. వెలుగు ఏపీఎం దుర్గాప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్య సేవల తనిఖీ



అంగరలో వార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావు దొర

అంగర, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో రోగులకు అన్ని రకాల వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావు దొర అన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీని శనివారం ఆయన తనిఖీ చేశారు. వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలోని దస్త్రాలు, ఆన్‌లైన్ వర్క్‌లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్కరే వైద్యులు ఉండడం వల్ల సేవలు సక్రమంగా అందడం లేదని, వెంటనే మరో వైద్యాధికారిని నియమించాలని కోరారు. సిబ్బంది కొరత సమస్యను పరిశీలించి తగిన చర్యలు చేపడతానని దుర్గారావు దొర హామీ ఇచ్చారు. వైద్యాధికారులు డా.రత్నకుమారి, డా.అనూజ ప్రియాంక, హెల్త్ ఎడ్యుకేటర్ రామారావు, ఎంపీహెచ్ఈవో మల్లికార్జునుడు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ

ద్వారపూడి. వైకాపా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు శనివారం మండపేట మండలం కేశవరంలో వైకాపా నాయకులు నిర్వహించారు. తొలుత కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదానం నిర్వహించారు. వైకాపా కోనసీమ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి అబ్బిరెడ్డి వీర్రాజు, నాని, అద్దంకి రమణ పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలను రాజానగరం మండలం కొండగుంటూరులో కేశవరం వైకాపా నాయకులు శనివారం నిర్వహించారు. లక్ష్మీకృష్ణా బృందావనం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి అబ్బిరెడ్డి వీర్రాజు, అద్దంకి రమణ, అలంపల్లి కిషోర్, తుపాకుల ప్రశన్నకుమార్‌లు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

భీమేశ్వర సన్నిధానంలో అన్నదాన భవనం

ఆర్థిక సాయం అందించిన దాత

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వర క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు సందర్శిస్తుంటారు. వీరికి అనువైన వసతులు లేక కొన్ని ఇబ్బందులు వారికి ఎదురవుతున్నాయి. ద్రాక్షారామ క్షేత్రానికి వచ్చే భక్తులకు పూర్వం నుంచి ఆలయం వెలుపల ఉన్న వైండా వారి అన్నదాన సత్రంలో భోజన వసతి ఉండేది. కానీ ఆలయం తరపున అన్నప్రసాదాన్ని పెట్టాలనే సంకల్పంతో 2012లో అప్పటి ఆలయ ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ చొరవతో రోజూ అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఎన్ని వందల మంది భక్తులు వచ్చినా ఆలయ ప్రాంగణంలో సోమవారపు మండపంలోనే వడ్డించాల్సి వచ్చేది. అన్నదాన నిర్వహణకు ఇక్కడ వాతావరణ పరిస్థితుల వల్ల కొంత ఇబ్బంది కలిగేది. ఈ మండపం బహిరంగ ప్రదేశంలో ఉండటం వల్ల వర్షాకాలంలో భోజనం చేసేవారిపై నేరుగా జల్లు పడటం, ఎండా కాలంలో ఎండ వేడిమి వల్ల భోజనం చేయడానికి భక్తులు ఇబ్బందులు పడేవారు. ఆలయానికి చెంతన ఉన్న పాకశాల కూడా శిథిలావస్థకు చేరడంతో వందల సంఖ్యలో భక్తులకు వంటచేయడం కష్టతరంగా ఉండేది. ఈ సమస్యలను చూసిన పారిశ్రామిక వేత్త, ద్రాక్షారామ వాసి సత్తి సుబ్బారెడ్డి తనవంతుగా భీమేశ్వర సన్నిధానంలో అన్నదాన భవనం నిర్మించాలని తలిచారు.



భక్తులకోసం నిర్మించిన టాయిలెట్లు



భీమేశ్వరాలయం చెంతన నిర్మించిన అన్నదాన సత్రం

దిల్లీ నుంచి అనుమతులు తీసుకొచ్చి..

అన్నప్రసాద కేంద్రాన్ని నెలకొల్పడానికి దిల్లీ నుంచి అనుమతులు తీసుకువచ్చారు. ఆలయానికి ఉత్తరం వైపు ఒకేసారి వెయ్యిమంది కూర్చొని భోజనాలు చేయడానికి వీలుగా రూపకల్పన చేశారు. దాదాపు రూ.రెండుకోట్ల వ్యయం వరకు ఖర్చుకాగా తరువాత వంట చేయడానికి అనువైన స్టీం యంత్రాలను కూడా ఆయనే సమకూర్చారు. దూరప్రాంతాలనుంచి వచ్చే యాత్రికులకు మరుగుదొడ్లు, స్నానపుగదులు కోసం పురుషులు, స్త్రీలకు కలిపి 16గదులు ఆయనే సొంతఖర్చుతో నిర్మించారు.

భక్తుల సేవలో తరించాలని



భీమేశ్వరుడి సన్నిధానంలో నివశించడమే అదృష్టంగా భావిస్తాను. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు సంతృప్తిగా భోజనం చేసి తరించాలనేది నా సంకల్పం. ఎన్నో వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయం పక్కన ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణానికి అనుమతి లభించలేదు. భక్తులకు ఏ అవసరం వచ్చినా తనతో పాటు తన కుమారుల సహకారంతో పరిష్కరించగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

- సత్తి సుబ్బారెడ్డి, పారిశ్రామిక వేత్త, భవన నిర్మాణ దాత, తోటపేట